దైవదాసుడు/(లు)	بارّ బాఱుఁ	بَرَرَة బఱరతుఁ	* రెక్క--రెక్కలు	جَناح జనాహుఁ'	أَجْنِحة అఁ-నిహాఁ'
*ప్రాణి-ప్రాణులు	دَابّة దాబ్బతుఁ	دَواب దవాబ్బుఁ	రాయి-రాళ్ళు	حَجَر హ'జరుఁ	حِجارة హి'జారతుఁ
* వాకిలి-ద్వారాలు	باب బాబుఁ	أَبْواب అబ్వాబుఁ	నక్షత్రం- తారామండలం	بُرْج బుర్- జుఁ	بُرُوج బురూజుఁ
గుడ్డిప్రాణి (ప్రాణులు)	أَعْمَى ఆ'మా	عُمْي ఉ'మ్-యుఁ	వార్తాహరుడు /(లు)	رَسُول రసూలుఁ	رُسُل రుసులుఁ
ఇంద్రజాలు(డు / రు)	سَاحِر సాహి'రుఁ	سَحَرَة సహ'రతున్	వార్త-వార్తలు	خَبَر ఖ'బరుఁ	أَخْبار అఖ్'బా'రుఁ
మగవాడు/(రు)	رَجُل రజులుఁ	رِجال రిజాలుఁ	స్త్రీ—స్త్రీలు	نِساء నిసాఉఁ	نِسْوة నిస్వతుఁ
సోదరుడు/(లు)	اخ అఖుఁ'	إِخْوة /إِخْوان ఇఖ'వానుఁ /ఇఖ'వఃఁ	మెడ-మెడలు	رَقَبة రక'బతుఁ	رِقاب రికా'బుఁ
మొగుడు/పెళ్ళాం//మొగుళ్లు-పెళ్ళాలు	زَوْج జౌ'జుఁ	ازواج అజ్'వాజుఁ	చూపు-చూపులు	بَصَر బస'రుఁ'	أَبْصَار అబ్-సా'రుఁ
దారి- తోవలు*	سَبِيل సబీలుఁ	سُبُل సుబులుఁ	కాలు- కాళ్ళు	رِجْل రిజ్-లుఁ	أَرْجُل అర్-జులుఁ
అర్థం →	**ఏక వచనం-**	**బహువచనం**	**అర్థం →**	**ఏక వచనం-**	**బహువచనం-**
పనికత్తె-పనికత్తెలు	أَمَة అమతుఁ	إماء ఇమాఉ'	తప్పు-తప్పులు	خَطِيئة ఖ'తీ'యతుఁ	خَطايا ఖ'తా'యా
గాలి-గాలులు	رِيح రీహుఁ'	رِياح రియాహుఁ'	పాపం-పాపాలు	ذَنْب దఁ'బుఁ	ذُنُوب దు'నూబుఁ
మేనమామ/ (లు)	خال ఖా'లుఁ	اخوال అఖ్'వాలుఁ	కడుపు-కడుపులు	بَطْن బత'నుఁ	بُطُون బుతూ'నుఁ

చెవిటిప్రాణి/ (ప్రాణులు)	أَصَمّ అస'మ్ము'	صُمّ సు'మ్ము'	పర్వతం/పర్వతాలు	جَبَل జబలు'	جِبال జిబాలు'
ఖై'దీ-బందీలు	أَسِير అసీరు'	أَسْرَى ఉసారా	సాక్షి-సాక్షులు	شَاهِد షాహిదు'	شُهُود షుహూదు'
కొడుకు-కొడుకులు	اِبْن ఇబ్ను'	أَبْناء అబ్-నాఉ	- పేరు-పేర్లు	اِسْم ఇస్ము'	اسماء అస్-మాఉ'
బట్ట-గుడ్డలు	ثَوْبٌ త్సౌబు'	ثِياب త్సియాబు'	మూగజీవి- మూగజీవాలు	اَبْكَم అబ్కము	بَكَم బుక్ము'
అర్థం →	**ఏక వచనం-**	**బహువచనం**	**అర్థం →**	**ఏక వచనం-**	**బహువచనం-**
నాన్న-తండ్రులు	أب అబు'	آباء ఆబాఉ'	ఇల్లు- ఇండ్లు	بَيْت బైతు'	بُيُوت బుయూతు'
	***--- కొన్ని పదాలకు - వేరే అర్థాలు కూడా ఉన్నాయి**				

End of the Lesson

పాఠం-37:- إِضَافَةٌ أَوْ أَلْإِضَافَةُ - الْمُضَاف والمضاف إليه - అసంపూర్ణ వాక్యాలు

-ఇ దా 'ఫ 'తు' -లేక-అ ల్ ఇ దా' ఫ'తు- అల్-ముర‌క్కబు-ల్-ఇదా'ఫియ్యు-

(Possesive Phrase / Construct State "of"): (యొక్క - షష్ఠీ విభక్తి)- Lesson : 37:

➢ إِضَافَةٌ أَوْ أَلْإِضَافَةُ **-ఇ దా 'ఫ 'తు'- లేక-అ ల్ ఇ దా' ఫ'తు -** **లేక -- అల్-ముర‌క్కబు-ల్-ఇదా'ఫియ్యు --- తెలుగులో**

➢ **[(షష్ఠీ విభక్తి - of -యొక్క-)]లాగా పనిచేస్తుంది.**

- అ'రబీ లో ఏదైనా వస్తువు లేక ప్రాణి ఎవరిదో తెలపటానికీ లేక ఏదైనాగుణాన్ని ఎవరికైనా / దేనికైనా ఆపాదించటానికీ మరియూ రెండింటి మధ్యగల సంబంధాన్ని తెలియచేయటానికీ --- إِضَافَةٌ أَوْ أَلْإِضَافَةُ ***ఇ దా 'ఫ 'తు' లేక అల్ ఇ దా' ఫ'తు*** అనే అసంపూర్ణ వాక్యాన్ని వాడుతారు.
- మొదటి-**ఇస్ము'** పేరు -- مُضَافٌ أَوْ أَلْمُضَافُ **ముదా'పు' లేక అల్ ముదా'పు'** ఐతే -
- రెండో-**ఇస్ము'** ను , مُضَافٌ إِلَيْهِ **ముదా'పు' ఇలైహి లేక అల్ ముదా'పు' ఇలైహి** أَلْمُضَافُ إِلَيْهِ అని పిలుస్తారు .

وَمَا قَدَرُواْ اللَّهَ حَقَّ قَدْرِهِ إِنَّ اللَّهَ لَقَوِيٌّ عَزِيزٌ ٩١ **al-Anaam | **وَمَا قَدَرُواْ اللَّهَ حَقَّ قَدْرِهِ ***al-Hajj*74**

- إِضَافَةٌ أَوْ ٱلْإِضَافَةُ **ఇదా'ఫ'తు లేక అల్ఇదా'ఫ'తు** [తెలుగులో యొక్కలాగా-- ఇంగ్లీషులో- of - లాగా] దీనితో రెండు నామవాచకాలను కలిపి వాటి పరస్పర సంబంధాలను తెలుసుకోగలుగుతాము .

✓ నోట్ : అయితే వాక్యం పూర్తి కావాలంటే మరికొన్ని వ్యాకరణాంశాల అవసరం తప్పనిసరే .

❖ **ఈ కింది రీతిలో, రెండు నామవాచకాలను కలిపి - إِضَافَةٌ أَوْ ٱلْإِضَافَةُ -**

ఇదా'ఫ'తు లేక అల్ఇదా'ఫ'తు చేయవచ్చు .

➢ ***Please refer to The Exclusive Tract for Different Examples / మరిన్ని ఉదాహరణలు ---see pages 155-168.***

1-(రెండు నకిరతు-నామవాచకాలతో) ← ← ←

కలము వలది [ఎవరో బాలుని (యొక్క) కలం] ←	+ వలదు ఒక బాలుడు←	+కలము← ఒక కలం-a pen
قَلَمُ وَلَدٍ	وَلَدٌ	قَلَمٌ

2-(రెండు మఅరిఫతు-నామవాచకాలతో) ← ← ←

మాలికు-ల్-ముల్కి← **(అన్నిలోకాలకు ప్రభువు)**	**+అల్ ముల్కు←** **సామ్రాజ్యములు**	**+ అల్-మాలికు←** **ప్రభువు**
مَالِكُ ٱلْمُلْكِ	ٱلْمُلْكُ	ٱلْمَالِكُ

- أَلْمُضَافُ وأَلْمُضَافُ إِلَيْهِ - **అల్-ముదా' ఫు' వఅల్- ముదా'పు'ఇలైహి --**
- إِضَافَةٌ أَوْ ٱلْاِضَافَةُ **ఇదా'ఫ'తు లేక అల్ఇదా'ఫ'తు లేక -- అల్-ముర్కబు-ల్-ఇదా'ఫియ్యు--- తయారయ్యే పద్ధతి**

- **1- أَلنَّكِرَةُ మొదటి రకం - నకిరః (రెండు నకిరతు– singular [ఇస్ముల]- నామవాచకాల) మధ్య సంయోగం చెయ్యటం :**

- మొదటి - నామవాచకం- - **ఇస్-ము** - పేరు - أَلْمُضَافُ أَوْ مُضَافٌ **ముదా'పు' లేక అల్ ముదా'పు'** ఐతే - రెండో నామవాచకం - **ఇస్-ము** ను -مُضَافٌ إِلَيْهِ **ముదా'పు' ఇలైహి లేక అల్ ముదా'పు' ఇ'లైహి** أَلْمُضَافُ إِلَيْهِ అని పిలుస్తారు .

- రెండు నకిరుఁ- اَلنَّكِرَةُ - **ఇస్-ముఁ** - indefinite noun - నామవాచకాల లో మొదటిది- **ముదా'ఫుఁ'** పై ఉన్న **తఁవీనుఁ** ను తీసివేసి , **తఁవీనుఁ-కు** బదులుగా **ద'మ్మ**ుఁ- చేర్చాలి.
- రెండవ - اَلنَّكِرَةُ **నకిర**ుఁ **ఇస్-ముఁ** [] అంటే مُضَافٌ إِلَيْهِ **ముదా'ఫుఁ' ఇ'లైహి** చివరి అక్షరం **కింద తఁ-వీనుల్-కెస్-రఃు** సంజ్ఞను పెట్టాలి.
- కింది ఉదాహరణలలో చూపించిన విధంగా - 2 singular اَلنَّكِرَةُ నకిరుఁ **ఇస్-ముఁ** నామవాచకాలను సంధించి إِضَافَةٌ أَوْ اَلْإِضَافَةُ **ఇదా'ఫ'ుఁ / అల్ ఇదా'ఫ'ు** చేయవచ్చు.

	కాబోయే ముదా'ఫుఁ' **ఇలైహి**	**కాబోయే ముదా'ఫుఁ**
అల్-ముదా' ఫు' వఅల్- ముదా'ఫుఁ'ఇలైహి -- اَلْمُضَافُ وَالْمُضَافُ لَيْهِ	**రెండవ ఇస్-ముఁ** **నకిరుఁ**	**మొదటి ఇస్-ముఁ** **నకిరుఁ**
←	←	←
కలము వలదిఁ నకిరుఁ - **singular** **[ఎవరో బాలుని (యొక్క) కలం]**	**+ వలదుఁ నకిరుఁ-** **ఒక బాలుడు**	**+ క 'లముఁ నకిరుఁ -** **ఒక కలం - a pen**
قَلَمُ وَلَدٍ	وَلَدٌ	قَلَمٌ
←	←	←
అబు బిన్తిఁ నకిరుఁ- **singular** **ఎవరో అమ్మాయి తండ్రి**	**+ బిఁ'తుఁ నకిరుఁ-** **ఒక అమ్మాయి**	**+ అబుఁ నకిరుఁ-** **ఒక తండ్రి**
أَبُ بِنْتٍ	بِنْتٌ	أَبٌ
←	←	←

2-ో రెండవ రకం : ముఅరిఫుఁ اَلْمَعَرِفَةُ :

అల్-ముర్రక్కబు-ల్-ఇదా'ఫియ్యు --రెండు -

اَلْمَعَرِفَةُ మఅ'రిఫ'ుఁ - singular ఇస్ముల

(నామవాచకాల) మధ్యసంయోగం కుదర్చటం :

- మొదటి - **ఇస్-ముఁ** పేరు **ముదా'ఫుఁ' లేక అల్ ముదా'ఫు'** ఐతే -
- రెండో **ఇస్-ముఁ** ను مُضَافٌ إِلَيْهِ **ముదా'ఫుఁ' ఇలైహి** అని పిలుస్తారు

وَمَا قَدَرُواْ اللَّهَ حَقَّ قَدَرِهِ إِنَّ اللَّهَ لَقَوِيٌّ عَزِيزٌ ٩١ ****al-Anaam*** | **وَمَا قَدَرُواْ اللَّهَ حَقَّ قَدرِهِ** *****al-Hajj*74**

- మొదటి - **ఇస్-ముఁ** --مُضَافٌ أَوْ ٱلْمُضَافُ **ముదా'ఫుఁ' లేక అల్ ము'దా'ఫు** కు ముందు : ఒకవేళ **అల్** - أَلْ ఉంటే - దాన్ని తీసివేయాలి
  - అంటే **ముదా'ఫుఁ'- కు-అల్** - أَلْ ఉండకూడదు
- రెండో - **ఇస్-ముఁ** -- مُضَافٌ إِلَيْهِ **ముదా'ఫుఁ' ఇలైహి** - కి **అల్** తప్పనిసరిగా ఉండాలి - ఒకవేళ లేకపోతే దానికి **అల్**-أَلْ ను జోడించాలి - ఇప్పుడు రెండో - **ఇస్-ముఁ** = **మఅ'రిఫ'** ుఁ – Definite Noun గా పనిచేస్తుంది
- అటు తర్వాత రెండో - **ఇస్-ముఁ** --- مُضَافٌ إِلَيْهِ **ముదా'ఫుఁ' ఇలైహి** నామవాచకపు చివరి అక్షరం కింద **కెస్-రఁ**ిఁ సంజ్ఞను పెట్టాలి . ఇలాగా , ఈ రెండు నామవాచకాల మధ్య వీడని బంధం మరియు పరస్పర అన్యోన్యత కుదిరాయి
  - రెండో - **ఇస్-ముఁ** --- مُضَافٌ إِلَيْهِ **ముదా'ఫుఁ' ఇలైహి** - కి **అల్**-أَلْ - తప్పని సరిగా ఉండాలి
- కానీ మొదటి - **ఇస్-ముఁ** ---مُضَافٌ أَوْ ٱلْمُضَافُ **ముదా'ఫుఁ' లేక అల్ ముదా'ఫు'** కు ఎట్టిపరి స్థితుల లోనూ **అల్**-أَلْ ఉండకూడదు - ఒకవేళ **అల్**-أَلْ ఉంటే - దాన్ని తీసివేయాలి
- **Note :** అల్-కు'ర్ఆను లోని యెక్కువ –సూరహ్ ల పేర్లు - **ముదా'ఫుఁ** వ **ముదా'ఫుఁ** ఇలైహి కి ఉదాహరణలే .
- దీని ద్వివచన + బహువచన రూపాలు తయారయ్యే పద్ధతిని -Book-part -2 –లో నేర్చుకొందాం .
- ఒకే **ముదా'ఫుఁ** కు ఒక్కటి కంటే యెక్కువ **ముదా'ఫుఁ ఇలైహి** లు- ఉండవచ్చు .

రెండు - singular ٱلْمَعْرِفَةُ **మఅరిఫ**ుఁ **- ఇస్ములఁ (నామవాచకాల) మధ్య సంయోగం కుదర్చటం :**

కొన్ని singular ఉదాహరణలు

అల్-ముదా' ఫు' వఅల్-ముదా'ఫుఁ'ఇలైహి -- ٱلْمُضَافُ والْمُضَافُ لَيْهِ	**రెండవ ఇస్-ముఁ మఅరిఫ**ుఁ		**మొదటి ఇస్-ముఁ మఅరిఫ**ుఁ
	కాబో యే ముదాఫుఁ ఇలైహి		**కాబో యే ముదాఫుఁ**
←	←		←
నూరుష్-షంసి మఅరిఫ - ٱلْمَعْرِفَةُ సూర్యుని వెలుగు ↓	**+ అష్షంసు మఅరిఫ -ٱلْمَعْرِفَةُ సూర్యుడు ↓**	**అల్ తీసివేయబడును**	**+ అన్నూరు ٱلْمَعْرِفَةُ- మఅరిఫ కాంతి ↓**
نُوْرُ ٱلشَّمْسِ ↑	↑ ٱلشَّمْسُ		↑ ٱلنُّورُ
←	←		←

+ అల్ ఇస్-ము	అల్ తీసివేయబడును	+ అల్-వలదు–	ఇస్మ్ఆల్-వలది -
ٱلْمَعْرِفَةُ- మఅరిఫ		ٱلْمَعْرِفَةُ- మఅరిఫ	ٱلْمَعْرِفَةُ - మఅరిఫ
పేరు ↓		మఅరిఫ -- నిర్ణీత బాలుడు ↓	నిర్ణీత పిల్లవాని పేరు ↓
↑ ٱلْإِسْمُ		↑ ٱلْوَلَدُ	↑ إِسْمُ ٱلْوَلَدِ
←		←	←

ٱلْإِضَافَةُ కు - మరి కొన్ని singular ఉదాహరణాలు :::

مُؤَخِّرُ الصَّلَاةِ	جَامِعُ الصَّلَاةِ	تَارِكُ الصَّلَاةِ
ముఅ'ఖ్ఖి'రుస్- స్సలా ి	జామిఉ-స్-స్సలా ి	తారికుస్-స్సలా ి –(స్సలాతుల్-
(షరఉ ఉ'దు'రు లేకుండా – స్సలాతులను last moment వరకు కావాలనే delay చేసే సోమరి-----కస్తానుఁ)	(సమయాన్ని వ్యర్థంచేసిన తర్వాత షరఉ ఉ'దు'రు లేకున్నా -2 / 3 స్సలాతులను ఒకేసారి - కలిపి చేసే-ఘనుడు)	మక్తూబ-ను వదిలేసిన –మిస్టిము) No excuse for this grave SIN (–ఒక స్సలాహ్ వదిలేసినా - కుఫ్ర్ –ఔతుందని –హదీసు- ఉద్ఘాటనా ఘోష-)

End of The Lesson

పాఠం. 38. " అసంపూర్ణ వాక్యాలు " - Phrases అండ్ Clauses -2

- అల్ - మౌసూ'ఫు' - వఅస్ - స్సిఫ'హ' - ٱلْمَوْصُوْفُ وَالصِّفَةُ - లేక

[అఁ-న్నఅ'తు - వఅల్-మఁ ఊ'తు] ٱلنَّعْتُ وَالْمَنْعُوْتُ

The Adjectival-Clause. -- అల్-మురక్కబు-త్-త్తౌసీ'ఫియ్యు --:

ఉపవాక్యాలు : గుణవిశేషణా వాక్యాంగము Lesson : 38 : Al-Mousoofu was-Sifah-

- ٱلْمَوْصُوْفُ అల్-మౌసూ'ఫు' అంటే వర్ణింపబడిన – [praised- పొగడబడిన లేక denounced -తెగడబడిన -] - నామవాచకం..మాత్రమే .
- ٱلصِّفَةُ అస్-స్సి'ఫ''తు నామవాచకానికి మంచి / చెడ్డ గుణాలను ఆపాదించే గుణవిశేషణమే . Adjective .
- వాక్యంలో, ٱلصِّفَةُ అస్ స్సి'ఫ''తు , దాని నామవాచకం---ٱلْمَوْصُوْفُ అల్-మౌసూ'ఫు' తరువాతనే వస్తుంది.

- ఒకే 'అల్-మౌసూ'ఫు' కు ఒక్కటి కంటే యెక్కువ అస్-సి'ఫా'తు ఉండవచ్చు .

- أَلْصِّفَةُ అస్-సి'ఫ'తు - గుణవిశేషణం ,(-4-నాలుగు) -అంశాలలో, أَلْمَوْصُوْفُ అల్-మౌసూ'ఫు' కు -- నామవాచకానికి తగ్గట్టుగా ఉండాలి –
- ఆ నాలుగు - 4- షరతులు : 1- కేస్ – విభక్తి -2- సంఖ్య - (వచనం) 3- లింగం – 4 - أَلنَّكِرَةُ నకిరతుఁ / أَلْمَعرِفَةُ మఅరిఫతుఁ
- విభక్తులకు , మరియూ అవామిలుఁ ప్రభావాలకు -- అనుగుణంగా , అల్-మౌసూ'ఫు' మరియూ అస్-సి'ఫ'తు ల -Vowel-Signs - గుర్తులు ఒకేలా ఉండాలి -
- వచన (సంఖ్యా) , పరంగా కూడా అల్-మౌసూ'ఫు' నామవాచకానికి తగ్గట్టుగా أَلْصِفَةُ అస్-సి'ఫ'తు -- గుణవిశేషణం Adjective) - సమన్వితంకావాలి -
- స్త్రీ లింగ అల్-మౌసూ'ఫు' నామవాచకానికి - స్త్రీ లింగ గుణవిశేషణం అస్-సి'ఫ'తు (Adjective) మాత్రమే ఉండాలి -
- మరియూ పురుషలింగ అల్-మౌసూ'ఫు' నామవాచకానికి – పురుషలింగ , గుణవిశేషణం అస్-సి'ఫ'తు – Adjective-మాత్రమే ఉండాలి -
- 1-ఐతే - అల్-మౌసూ'ఫు' మరియూ అస్-సి'ఫ'తు లు రెండూ أَلنَّكِرَةُ నకిరతుఁ లే కావాలి . అంటే రెండింటికీ చివరలో–తఁ-వీనుఁ repeat తఁ-వీనుఁ - మాత్రమేఉండాలి.
- లేక- 2- అల్-మౌసూ'ఫు' మరియూ అస్-సి'ఫ'తు లు రెండూ కూడా أَلْمَعرِفَةُ మఅ'రిఫ'తుఁ లే అయ్యుండాలి ..
- أَلْمَعرِفَةُ మఅ'రిఫ'తుఁ లకు తఁ-వీనుఁ ను వాడరాదు .
- *Please refer to The Exclusive Tract for Different Examples / మరిన్ని ఉదాహరణలు ---see pages 155-168.*

- 'అల్-మౌసూ'ఫు' వస్సి'ఫ'తు – (అల్-ముర్కబు-త్-త్తౌసీ'ఫియ్యు)-- ద్వివచన + బహువచన రూపాలు తయారయ్యే పద్ధతిని Book - Part -2 –లో నేర్చుకొందాం .
- ఒకే మౌసూ'ఫుఁ' కు ఒక్కటి కంటే యెక్కువ సి'ఫా'తుఁ ఉండవచ్చు .
- నకిరతుఁ- أَلْمَوْصُوْفُ_وَالْصِفَةُ కు -ఉదాహరణ: أَلْمَوْصُوْفُ_మౌసూ'ఫుఁ' అల్-మౌసూ'ఫు' నామవాచకం + పురుషలింగ గుణవిశేషణం أَلْصِّفَةُ_సి'ఫా'తుఁ అస్-సి'ఫ'తు -రెండూ singular أَلنَّكِرَةُ [నకిరతుఁ లే

←	←	←
జల్సతుఁ ఖాస్స తుఁ ↓	ఖాస్స తుఁ ↓	జల్స తుఁ ↓

ప్రత్యేక సమావేశం ↓singular	ప్రత్యేక↓	సమావేశం↓
جَلْسَةٌ خَاصَّةٌ↑	↑ خَاصَّةٌ	↑ جَلْسَةٌ
←	←	←
బై తుఁ క'దీముఁ పాత ఇల్లు	క'దీముఁ పాతది	బై తుఁ ఇల్లు
بَيْتٌ قَدِيمٌ	قَدِيمٌ	بَيْتٌ

❖ మఅ'రిఫ'తుఁ – اَلْمَوْصُوْفُ وَالصِّفَةُ కు ఉదాహరణ: అల్-□మౌసూ'ఫు' నామవాచకం + అస్-స్ఫ'తు

పురుషలింగ గుణ□విశేషణం –రెండూ singular اَلْمَعْرِفَةُ మఅ'రిఫ'తుఁ ,లో

అల్-కితాబు-ల్-జదీదు నిర్ణీత-కొత్తపుస్తకం↓	అల్-జదీదు కొత్తది↓	+అల్- కితాబు నిర్ణీతపుస్తకం↓
↑ اَلْكِتَابُ اَلْجَدِيْدُ	↑ اَلْجَدِيْدُ	↑ أَلْكِتَابُ

✓ 'అల్-మౌసూ'ఫు' వస్ఫ్'తు – (అల్-మురక్కబు-త్-త్తౌసీ'ఫియ్యు)-- మూడు

కేసులకు -Cases – singular ఉదాహరణలు :

Genitive-షష్టి విభక్తి-(యొక్క) - singular	Accusative-కర్మగా - singular	Nominative-కర్తగా - singular
అల్-మురక్కబు-త్-త్తౌసీ'ఫియ్యు - నకిరతుఁ		
↓ أَلنَّاقَةِ اَلْكَبِيْرَةِ	↓ أَلنَّاقَةَ اَلْكَبِيْرَةَ	↓ أَلنَّاقَةُ اَلْكَبِيْرَةُ
అఁ-న్నాకతిల్-కబీరతి ఏదో ఒక పెద్ద ఒంటె--నకిరతుఁ↑	అఁ-న్నాకతల్-కబీరత ఏదో ఒక పెద్ద ఒంటె -నకిరతుఁ ↑	అఁ-న్నాకతుల్-కబీరతు ఏదో ఒక పెద్ద ఒంటె-నకిరతుఁ ↑
అల్-మురక్కబు-త్-త్తౌసీ'ఫియ్యు - మఅరిఫతుఁ		
↓ أَلْأَرْضِ اَلْكَبِيْرَةِ	↓ أَلْأَرْضَ اَلْكَبِيْرَةَ	↓ أَلْأَرْضُ اَلْكَبِيْرَةُ
అల్-అర్ది'ల్ –కబీరతి ↑పెద్ద భూగోళం) మఅరిఫతుఁ	అల్-అర్ద'ల్ –కబీరత ↑(పెద్ద భూగోళం) మఅరిఫతుఁ	అల్-అర్దు'ల్ -కబీరతు ↑(పెద్ద భూగోళం) మఅరిఫతుఁ
←	←	←

End of The Lesson

❖ 39. -అద్'ద'మాయిరు -ల్ -మున్ -ఫ'సి'లహా-1- أَلضَّمَائِرُ اَلْمُنْفَصِلَةُ

❖ -విడి-పురుషపద వైకల్పిక సర్వనామాలు-1- కర్తకు ప్రతీక -

Detached-Pronouns,

❖ Lesson : 39 : Separate Pronouns - 1

❖ ప్రథమ / ద్వితీయ / తృతీయ / పురుష -- నామవాచకాలను సూచించే (వైకల్పిక / ప్రత్యామ్నాయ) సర్వనామాలను అ'రబ్బీ భాషలో - أَلْضَّمَائِرُ **అద్-ద్ద'మాఇరు** - అంటారు

❖ మొదటి రకం أَلْضَّمَائِرُ **అద్-ద్ద'మాఇరు** –లకు , పురుషములకు తగినట్లు-14-- రూపాలున్నాయి .

ఇవన్నీ **మర్ఫూ'ఉ**-అంటే- **హా'లతుర్-ర్రఫఃʼ** స్థితి లో ఉంటాయి –

❖మరియు - ఈ أَلْضَّمَائِرُ **అద్-ద్ద'మాఇరు** లు - **కర్తలని** - గుర్తుంచుకోవాలి .

❖ ప్రతి పురుషంలోనూ - أَلْضَّمَائِرُ అద్-ద్ద'మాఇరు - ద్వివచన ఆకారం రెండు లింగాలకూ ఒక్కటే

❖ మొదటి రకానికి చెంది --- తరచూ ఉపయోగింపబడే ఈ – أَلْضَّمَائِرُ **అద్-ద్ద'మాఇరు** (**pronouns**)- చాలావరకు వాక్యాల మొదటిలో కబడతాయి .

❖ Nominal sentences - మొదటిలో ఈ – أَلْضَّمَائِرُ **అద్-ద్ద'మాఇరు** - (**pronouns**) –**ముబ్-తద'అ'** - مُبْتَدَ أُ లుగా వస్తాయి -

أَنَا	↔ يُوسُفُ	అన యూసుఫు*↔ నేను యూసుఫును ♂
هُمْ	↔ وَقُودُ – النارِ	హుమ్ వకూ'దున్నార్*↔ ♂వారు నరకాగ్నికి ఇంధనం
هِيَ	↔ بَيْضَاءُ	హియ బైదా'-ఉ *↔ ఇది/ఇవి -తెల్లనిది/(వి) –స్త్రీలింగం-♀
نَحْنُ	↔ فِتْنَة	నహ్-ను ఫిత్-నతున్ *↔ మేము (ఇతరులకు) ఓ పరీక్ష

- ***-సరైన అవగాహనకు --- మహిమాన్విత అల్-కు'ర్-ఆ ను --- సంప్రదించండి**

- <><><><><><ఈ -- أَلْضَّمَائِرُ **అద్-ద్ద'మాఇరు** - (**pronouns**) - مَبْنِي స్థిరమైనవి - కాబట్టి – అవి –వాక్యంలో యెక్కడున్నా – వాటి ఉచ్చారణా - గుర్తులు – మారకుండా నిలకడగా ఉంటాయి .
- ఉదాహరణకు - هُوَ **హువ** = (ఆయన) అన్ని విభక్తులలోనూ (కేసులలో) **ఫత్-హా**ఃు - فَتْحَة - గుర్తుతోనే ఉంటుంది .<><><><><><

End of The Lesson

పాఠం. 39A** Detached-Pronouns.***విడిగా రాయబడే –-

అద్ద'మాయిరు -ల్ – మున్-ఫ'సి'లహ్ -2-

విడి-పురుషపద వైకల్పిక సర్వనామాలు-2 – اَلضَّمَائِرُ الْمُنْفَصِلَةُ ను

చూపించేచార్ట్. *

Lesson : 39a : Separate Pronouns -2

విడి-పురుషపద వైకల్పిక సర్వనామాలు-2 కర్తలకు ప్రతీకలుగా

➢ *Please refer to The Exclusive Tract for Different Examples / మరిన్ని ఉదాహరణలు ---see pages 155-168.*

أَلْمُؤَنَّثُ -స్త్రీలింగం♀	أَشْخَاص పురుషం	أَلْمُذَكَّرُ - పుంలింగం ♂
ప్రథమ పురుషం - III person		
హియ ఆమె هِيَ ♀	ప్రథమ పురుషం ←ఏక వచనం→	వహు ఆయన هُوَ ♂
هِيَ بِنْتٌ ♀ హియ బిఁతుఁ ఆమె ఒక అమ్మాయి-/- ఒక కూతురు.	←ఉదాహరణలు →	هُوَ إِبْنٌ ♂ హువ ఇబ్నున్ -ఆయన ఒక కొడుకు.
هُمَا ♀ హుమా వారిద్దరు (స్త్రీ+ పుం. లింగాలు)	ప్రథమ పురుషం ←ద్వివచనం→	هُمَا ♂ హుమా వారిద్దరు (స్త్రీ+ పుం.లింగాలు)
هُمَا مُسْلِمَتَانِ ↓ హుమా ముస్- లిమతాని ♀వారిద్దరు ముస్- లిమువనితలు(స్త్రీ)	←ఉదాహరణలు →	هُمَا مُسْلِمَانِ ↓ హుమా ముస్- లిమాని ♂వారిద్దరు ముస్- లిములు(పుంలింగం)
♀హున్న ↓ هُنَّ వారంతా (స్త్రీలు)	ప్రథమపురుషం ←బహువచనం→	హుమ్ هُمْ ↓♂- వారందరూ (మగ) (పుంలింగం)
هُنَّ طَالِبَاتٌ ♀↓ హున్న తాలిబాతుఁ -వాళ్ళువిద్యార్థినిలు (స్త్రీ)♀	←ఉదాహరణలు →	هُمْ طَلَّابٌ ♂↓ హుమ్ తుల్లాబుఁ - వాళ్ళువిద్యార్థులు (పుంలింగం)
మధ్యమ పురుషం - II person		

أ نْتَ ♂ ↓ అన్-త = నువ్వు ఒక (పుంలింగం)	మధ్యమ పురుషం ←ఏక వచనం→	أ نْتِ ♀ ↓ అన్-తి = నువ్వు ఒక(స్త్రీలింగం)
أَنْتَ طَبِيْبٌ ♂ ↓ అంత తబీబు నువ్వు ఒక వైద్యుడవు ↓ (పుంలింగం)	←ఉదాహరణలు→	أَنْتِ طَبِيْبَةٌ ♀ అంతి తబీబతు - నువ్వు ఒక వైద్యురాలివి(స్త్రీలింగం)
أَنْتُمَا ♂ ↓ అన్-తుమా మీరిద్దరు↓ (పుంలింగం)	మధ్యమ□ పురుషం ←ద్వివచనం→	أ نْتُمَا ♀ ↓ అన్-తుమా మీరిద్దరు(స్త్రీలింగం)
أَنْتُمَا طَبِيْبَانِ ♂ అంతుమా త'బీబాని మీరిద్దరు (పుంలింగం) డాక్టర్లు♂	←←ఉదాహరణలు→	أَنْتُمَا طَبِيْبَتَانِ ♀ అంతుమా త'బీబతాని మీరిద్దరు (స్త్రీలూ) డాక్టర్లు(స్త్రీలింగం)
أَنْتُمْ ♂ ↓ అన్-తుమ్ మీరందరూ(పుంలింగం)♂	మధ్యమ పురుషం ←బహువచనం→	أ نْتُنّ ♀ ↓ అన్-తున్న మీరందరూ (స్త్రీలింగం)
أَنْتُمْ أَطِبَّاءُ ♂ అన్-తుమ్ అతిబ్బా ఉ -♂మీరందరూ వైద్యులు (పుంలింగం)	←ఉదాహరణలు →	أَنْتُنّ طَبِيْبَاتٌ ♀ -అన్-తున్న తబీబాతున్ మీరందరూ (స్త్రీలింగం)వైద్యురాళ్ళు
أَلْمُذَكَّرُ పుంలింగం ♂	أَشْخَا ص పురుషం	أَلْمُؤَنَّثُ-స్త్రీలింగం♀
ఉత్తమ పురుషం -I person		
أَنَا ♂ ↓ అనా /అన = నేను (పుంలింగం)	ఉత్తమ పురుషం ←ఏక వచనం→	أَنَا ♀ ↓ అనా /అన =నేను (స్త్రీలింగం)
أَنَا مَرِيْضٌ ♂ అన మరీదు' - నేను ఒక రోగిని (పుంలింగం)	←ఉదాహరణలు →	أَنَا مَرِيْضَةٌ ♀ -అన మరీద ుస్ - నేను ఒక రోగిష్టిని (స్త్రీలింగం)
نَحْنُ ♂ ↓ నహ్-ను మేము-ఇద్దరం -ద్వివచనం పుంలింగం	ఉ త్తమ పురుషం ←ద్వివచనం→	نَحْنُ ♀ నహ్-ను మేము-ఇద్దరం -ద్వివచనం (స్త్రీలింగం)
نَحْنُ عَامِلَانِ ♂ ↓ నహ్-ను ఆమిలాని మేము-ఇద్దరం పనివాళ్ళం(పుం□లింగం)♂	ఉ త్తమ పురుషం ←ద్వివచనం←ఉదాహరణలు →	نَحْنُ عَامِلَتَانِ ♀ ↓ నహ్-ను ఆమిలతాని మేము-ఇద్దరం పనిమనుషులం (స్త్రీలింగం) ♀
نَحْنُ ♂ ↓ నహ్-ను మేము-బహువచనం (పుం□లింగం)	ఉ త్తమ పురుషం ←బహువచనం →	نَحْنُ ♀ ↓ నహ్-ను మేము-బహువచనం (స్త్రీలింగం)

نَحْنُ صَائِمَاتٌ ♀ – నహ్-ను సా'యిమాతుం మేమందరం ఉపవాసులం (స్త్రీలింగం) ♀	←ఉదాహరణలు →	نَحْنُ صَائِمُوْنَ – నహ్-ను సా'యిమూన - మేమందరం ఉపవాసులం (పుం□లింగం)

End of the Lesson

- ✓ Majority పరిస్థితి : (1) మిన్-హుముల్ - మూమినూన , వ అక్-సరు హుముల్-ఫా'సికూ'న .(ఆలి ఇ'మ్-రాని -110) ;
- ✓ (2) ...వ అక్-సరు హుము లా యఆ'కి'లూన (అల్-మా ఇ'దహ్-103)
- ✓ (3) ...వ లాకిన్న అక్-సరు హుమ్ యజ్-హలూన (అల్-అన్'ఆ'ము-111) .

><><><><>< End of the Topic ><><><><><

➢ ٱلضَّمَائِرُ ٱلْمُتَّصِلَةِ - 40 (Attached Pronoun suffixes)

అద్-ద్ద'మాఇరుల్-ముత్తసి'లహ్ (తి)-1-

❖➢ □ Suffix చేయబడే మరో రకం పురుషపద వైకల్పిక సర్వనామాలు [కర్తలుగా] -/- మరియు { క్రియలతో కలిసి } కర్మలుగా -

➢ ٱلضَّمَائِرُ ٱلْمُتَّصِلَةِ Lesson : 40 : Attached Pronouns- 1 ---

➢ వర్ణకము లేక అంత్యప్రత్యయము – Suffix --- చేయబడే ٱلْضَّمَائِرُ ٱلْمُتَّصِلَةِ - (కలిపిరాయబడే) అద్-ద్ద'మాఇరుల్-ముత్తసి'లహ్ (తి) : వాటి పేరుకు తగ్గట్టు ఇవి పదాల - చివరిలో మాత్రమే వస్తాయి .

➢ ٱلْضَّمَائِرُ ٱلْمُتَّصِلَةِ అద్-ద్ద'మాఇరుల్-ముత్తసి'లహ్-(తి)- పురుషపద వైకల్పికనామాలు రెండు రకాలు –

➢ 1- మొదటి రకానివి - కర్తలుగా , నామవాచకాల చివరిలో –/ లేక పార్టికల్స్ – ఆఖరిలో మాత్రమే వస్తాయి .

➢ Please refer to the previous lessons .

➢

➢ 2 - రెండవ రకం – [క్రియలతో-కర్మలుగా] క్రియలతో మాత్రమే కలిసివస్తాయి .

- ٱلْضَّمَائِرُ ٱلْمُتَّصِلَةِ అద్-ద్ద'మాఇరుల్-ముత్తసి'లహ్(తి) నామవాచకాల తో – లేక క్రియలతో / లేక పార్టికల్స్ – తో కలిసి అ' ర బీ భాషా హావ – భావాలను సరళ రీతిలో వ్యక్తం చేయడానికి బాగా సహాయపడతాయి.

➢ అద్-ద్ద'మాఇరుల్-ముత్తసి'లహ్(తి) ٱلْضَّمَائِرُ ٱلْمُتَّصِلَةِ – (pronouns)- مَبْنِي స్థిరమైన సర్వనామాలు inflexible - కాబట్టి – అవి – వాక్యంలో యెక్కడున్నా – వాటి ఉచ్చారణా గుర్తులు – మారకుండా నిలకడగా ఉంటాయి .

❖➢ ప్రతి పురుషంలోనూ ద్వివచన ٱلْضَّمَائِرُ ٱلْمُتَّصِلَةِ - **అద్-ద్ద'మాఇరుల్-ముత్తసిల్'లహ్(తి)** తి – పురుషపదవైకల్పిక నామాలు -రెండు లింగాలకూ - ఒకే రూపంలో - ఉంటాయి -

➢ **అద్-ద్దమాఇరుల్-ముత్తసిలహ్(తి)** –ٱلْضَّمَائِرُ ٱلْمُتَّصِلَةِ **స్థిర మైన సర్వనామాలు --- వీటి – గుర్తులు మారవు - కర్తలుగా ఇవి హా'లతు-రఫఃʼ లో - ఉన్నట్లు - గుర్తుంచుకోవాలి -**

➢ ఐతే , **ٱلْضَّمَائِرُ ٱلْمُتَّصِلَةِ** –**అద్-ద్ద'మాఇరుల్-ముత్తసిల్'లహ్(తి)** లకు దాపురించిన ఇతర వ్యాకరణాంశాల --అంటే- **అ'వామిలుఃʼ** ప్రభావంతో వాటి – ఉచ్చారణలు – మారవచ్చు -

➢ **అద్-ద్ద'మాఇరుల్-ముత్తసిల్'లహ్(తి)** ٱلْضَّمَائِرُ ٱلْمُتَّصِلَةِ – (**pronouns**)- ఆదేశమైన సామాన్య నామవాచకాలు -వాటి చేరికతో - [**డెఫినెట్**]- నిర్ణీత - **మఅ'రిఫఃʼ**తు -**nouns** గా మార్చబడ్డాయి – కాబట్టి ---

➢ **వీటిపై యెట్టిపరిస్థితులోనూ** -ال-**అల్**- **ను ఉపయోగించరాదు-**

➢ **ఒప్పు- Right**	➢ **తప్పు – Wrong**
➢ كِتَابُه - (కితాబుహు) ఆయనపుస్తకం	➢ ~~ٱلْ~~كِتَابُه - (~~అల్-కితాబుహు~~) Al- is redundant-

❖ ٱلْضَّمَائِرُ ٱلْمُتَّصِلَةِ **అద్-ద్ద'మాఇరుల్-ముత్తసిల్'లహ్(తి)** – ఇతర సర్వనామాలకూ , క్రియాలకూ , మరికొన్ని పార్టికల్స్ – కూ – జోడింపవచ్చు . అలా ఐతే - పురుషములకు తగినట్లు వాటిని – రూపాంతరం – చేసుకోవటం – తప్పనిసరే .

❖ ٱلْضَّمَائِرُ ٱلْمُتَّصِلَةِ **అద్-ద్ద'మాఇరుల్-ముత్తసిల్'లహ్(తి)**: వీటితో - **ఇదా'ఫ**త్ – చేయవచ్చు . అంటే **ముదా'ఫు'-ముదా'ఫు'ఇలైహి** - తయారు చేయవచ్చు.

❖ క్రియలకు – జోడిస్తే ఈ - ٱلْضَّمَائِرُ ٱلْمُتَّصِلَةِ **అద్-ద్ద'మాఇరుల్-ముత్తసిల్'లహ్(తి)** లను - కర్మలుగా – **మన్సూ'బుఃʼ** ఆంటే direct-object గా గుర్తించాలి .

❖ **కెస్రఃʼ**తు - ఉండే అసంపూర్ణ వాక్యాలలో – ٱلْضَّمَائِرُ ٱلْمُتَّصِلَةِ వీటిని –వాడవచ్చు . అప్పుడు ఈ **ద'మాయిరులు** - مَبْنِي స్థిరమైనవి inflexible - ఐనా **మక్సూరుఃʼ** – స్థితిలో ఉన్నట్లు – అనుకోవాలి .

❖ ఈ **ద'మాయిరులు** ٱلْضَّمَائِرُ ٱلْمُتَّصِلَةِ – లింగములు - సంఖ్యలు మరియూ - పురుషములకు తగట్టు - 14-రూపాలలో – ఉంటాయి –

➢ సర్వనామాలకూ మరికొన్ని పార్టికల్స్ కూ –కర్తలుగా– (**Suffix** –అంత్య-ప్రత్యయం-) **కలిపి– రాయబడే -**

أَلْضَّمَائِرُ أَلْمُتَّصِلَةِ **ఆద్-ద్దమాఇరుల్-ముత్తసిలహ్(త్)** **–లను - విశదీకరించే చార్ట్ – Attached**

Pronouns- 1 as Subjects

أَلْضَّمَائِرُ أَلْمُتَّصِلَةِ (స్త్రీలింగం♀)	పురుషం	أَلْضَّمَائِرُ أَلْمُتَّصِلَةِ (పుంలింగం♂)
ప్రథమ పురుషం - Third person		
హా = هَا ఆమె ఒక స్త్రీ /ఆ స్త్రీ యొక్క (సంబంధించిన)	ప్రథమ పురుషం ←ఏక వచనం→	హు = هُ ఆయన / ఆయన యొక్క (సంబంధించిన)
هَا (స్త్రీలింగం ♀) క'లముహా (ఆమెక'లం) قَلَمُهَا సౌ'తుహా (ఆమె స్వరం) صَوْتُهَا సౌ'ముహా (ఆమె రోజా') صَوْمُهَا	←ఉదాహరణలు – ప్రథమపురుషం ఏక వచనం→	هُ (పుంలింగం ♂) قَلَمُهُ క'లముహు (ఆయన క'లం) సౌ'తుహు (ఆయన గళం) صَوْتُهُ సౌ'ముహు (ఆయన రోజా') صَوْمُهُ
أَلْضَّمَائِرُ أَلْمُتَّصِلَةِ (స్త్రీలింగం)	పురుషం	أَلْضَّمَائِرُ أَلْمُتَّصِلَةِ (పుంలింగం)
హుమా♀ هُمَا (వారు) ఇద్దరు /ఇద్దరికి సంబంధించిన (స్త్రీలింగం)	←ప్రథమపురుషం- → ద్వివచనం	హుమా♂ هُمَا (వారు) ఇద్దరు /ఇద్దరికి సంబంధించిన (పుంలింగం)
(స్త్రీలింగం)♀ هُمَا క'లముహుమా - قَلَمُهُمَا (వారిద్దరికలం) సౌ'ముహుమా- صَوْمُهُمَا (వారిద్దరిరోజా') సౌ'తుహుమా - صَوْتُهُمَا (వారిద్దరిగొంతులు)	ఉదాహరణలు ప్రథమపురుషం ←ద్వివచనం-→	♂(పుంలింగం) هُمَا క'లముహుమా - قَلَمُهُمَا (వారిద్దరికలం) సౌ'ముహుమా - صَوْمُهُمَا (వారిద్దరిరోజా') సౌ'తుహుమా - صَوْتُهُمَا (వారిద్దరిగొంతులు)
హున్న♀ هُنَّ **వారువారందరికి సంబంధించిన (స్త్రీలింగం)**	←ప్రథమపురుషం → బహువచనం	హుమ్ ♂ هُمْ **వారు -వారందరికి సంబంధించిన (పుం□లింగం)**

♂(పుంలింగం)قَلَمُهُمْ -క'లముహుమ్ (వాళ్ళ కలం) هُمْ صَوْمهُمْ -సొ'ముహుమ్ (వాళ్ళ ఉపవాసం) أَ صْوَاتُهُمْ -అస్వా'తుహుమ్ (వాళ్ళ స్వరాలు)	←ఉదాహరణలు→ ప్రథమ పురుషం బహువచనం	♀(స్త్రీలింగం) هُنَّ قَلَمُهُنَّ క'లముహున్న (వాళ్ళ కలం) أَ صْوَاتُهُنَّ -అస్వా'తుహున్న (వాళ్ళ స్వరాలు) صَوْمُهُنَّసొ'ముహున్న (వాళ్ళ ఉపవాసం)
మధ్యమ పురుషం- Second person		
كَ = ♂ كَ నీవు /నీ ఒకడికి సంబంధించిన (పుంలింగం)	**←మధ్యమ పురుషం- ఏక వచనం-→**	**كِ = ♀ كِ (నీవు /నీ ఒకతెకి) (స్త్రీలింగం) సంబంధించిన**
كَ ♂ (పుంలింగం) قَلَمُكَ - క'లముక (నీ కలం) صَوْمُكَ- సొ'ముక (నీ ఉపవాసం) صَوْتُكَ - సొ'తుక (నీగొంతు)	←ఉదాహరణలు మధ్యమ పురుషం- ఏక వచనం-	كِ ♀(స్త్రీలింగం) قَلَمُكِ -క'లముకి (నీ కలం) صَوْمُكِ -సొ'ముకి (నీ ఉపవాసం) صَوْتُكِ - సొ'తుకి (నీగళం)
(పుంలింగం) أَلضَّمَائِرُ ٱلْمُتَّصِلَةِ	పురుషం	أَلضَّمَائِرُ ٱلْمُتَّصِلَةِ (స్త్రీలింగం)
♂కుమా = كُمَا (మీ ఇద్దరు / మీ ఇద్దరికి సంబంధించిన)(పుంలింగం)	మధ్యమ పురుషం- ←ద్వివచనం →	♀కుమా = كُمَا (మీ ఇద్దరు / మీ ఇద్దరికి సంబంధించిన) (స్త్రీలింగం)
كُمَا ♂(పుం□లింగం) قَلَمُكُمَا -క'లముకుమా (మీ ఇద్దరి కలం) صَوْمُكُمَا-సొ'ముకుమా (మీ ఇద్దరి ఉపవాసం) صَوْتُكُمَا - సొ'తుకుమా (మీ ఇద్దరి స్వరం)	← ఉదాహరణలు మధ్యమ పురుషం- ద్వివచనం →	كُمَا ♀(స్త్రీలింగం) قَلَمُكُمَا -క'లముకుమా (మీ ఇద్దరి కలం) صَوْمُكُمَا – సొ'ముకుమా (మీ ఇద్దరి ఉపవాసం) صَوْتُكُمَا – సొ'తుకుమా (మీ ఇద్దరి స్వరం)

♀కున్న كُنَّ మీరు (మీఅందరికి – స్త్రీలింగం) సంబంధించిన	మధ్యమ పురుషం- బహువచనం	♂కుమ్ كُمْ మీరు (మీఅందరికి – పురుషులకు)సంబంధించిన
♀(స్త్రీలింగం) كُنَّ قَلَمُكُنَّ -క'లముకున్న(మీ కలం) دِيْنُكُنَّ -దీనుకున్న (మీ మతం) صَوْمُكُنَّ –సౌ'ముకున్న (మీ ఉపవాసం)	←ఉదాహరణలు మధ్యమ పురుషం-→బహువచనం	♂(పుంలింగం) كُمْ قَلَمُكُمْ - క'లముకుమ్ (మీ కలం) دِيْنُكُمْ -దీనుకుమ్ (మీ మతం) صَوْمُكُمْ -సౌ'ముకుమ్ (మీ ఉపవాసం)
ఉత్తమ **పురుషం** – First person		
♀య = నేను / నాకు సంబంధించిన (రెండు లింగాలకూ వర్తిస్తుంది) (స్త్రీలింగం) يَ	←ఉత్తమ పురుషం ← ఏక వచనం→	♂య = నేను / నాకు సంబంధించిన (రెండు లింగాలకూ వర్తిస్తుంది) (**పుంలింగం**) يَ
♀ (స్త్రీలింగం) يَ قَلَمِيْ క'లమియ్ (నా కలం) يَدِىْ - యెదియ్ (నా చెయ్యి) بَيْتِيْ-బైతియ్ ((నా ఇల్లు)	ఉదాహరణలు ఉత్తమ పురుషం-←ఏక వచనం→	♂ (**పుంలింగం**) يَ قَلَمِيْ - క'లమియ్ (నా కలం) يَدِىْ -యెదియ్ (నా చెయ్యి) بَيْتِيْ - బైతియ్] (నా ఇల్లు)
أَلْضَّمَائِرُ ٱلْمُتَّصِلَةِ(స్త్రీలింగం)	పురుషం	أَلْضَّمَائِرُ ٱلْمُتَّصِلَةِ (**పుంలింగం**)
♂నా نَا = మేము- లేక మా- మాకు – (ఇద్దరు/అందరు-స్త్రీ/పురుషులకు -) - సంబంధించిన	ఉత్తమపురుషం ద్వివచనం @ బహువచనం	♂నా نَا = మేము- లేక మా- మాకు – (ఇద్దరు/అందరు-స్త్రీ/పురుషులకు -) - సంబంధించిన

♂ (పుంలింగం)	←ఉదాహరణలు→	♀(స్త్రీలింగం)
نا قَلَمُنَا - క'లమునా (మాఇద్దరి / అందరి కలం) أَيْدِيْنَا -ఐదీనా (మాఇద్దరి /అందరి చేతులు) بَيْتُنَا -బైతునా (మాఇద్దరి/ అందరి ఇల్లు)	ఉత్తమపురుషం – ద్వివచనం@ బహువచనం	نا قَلَمُنَا క'లమునా (మాఇద్దరి / అందరి కలం) أَيْدِيْنَا -ఐదీనా (మాఇద్దరి / అందరి చేతులు) بَيْتُنَا -బైతునా (మాఇద్దరి/ అందరి ఇల్లు)

End of the Lesson

యద్ఉ' మిఁ దూని-ల్లాహి మా లా యదు'ర్రుహూ వమాలా యన్బ'ఉహూ (.) దా'లిక హువల్ ద'లాలుల్ బఈ'దు (12)

యద్ఉ' లమన్ ద'ర్రుహూ అక్'రబు మిఁ నఫ'ఇహి (.) లబి'సల్ మౌలా వ లబి'సల్ అసీరు (13)(సూ రతుల్ హజ్జ్)

పాఠం-41. أَلضَّمَائِرُ ٱلْمُتَّصِلَةِ-అద్-ద్ద'మాఇరుల్-ముత్తసి'లః (త)-

-పురుష పద వైకల్పిక నామాలు- 2 - కర్మలుగా – أَلضَّمَائِرُ ٱلْمُتَّصِلَةِ

Lesson : 41 : Attached Pronouns-2 as Direct-Objects

- **క్రియలకు** – జోడిస్తే - ఈ أَلضَّمَائِرُ ٱلْمُتَّصِلَةِ **అద్-ద్ద'మాఇరుల్-ముత్తసి'ల** తి లను - **కర్మలుగా** – అంటే direct-object గా గుర్తించాలి .
- అంత్య ప్రత్యయం – Suffix – చేయబడే أَلضَّمَائِرُ ٱلْمُتَّصِلَةِ సర్వనామాల పొట్టి రూపాలు - మరోరకం-**అద్-ద్ద'మీరు** కర్మను సూచిస్తుంది . అందువలన **ఇది మఁసూ'బుఁ** – అంటే **హా'లతుఁన్న సబి** --స్థితిలో - ఉన్నట్లు గుర్తించాలి.
  - أَلضَّمَائِرُ ٱلْمُتَّصِلَةِ వీటిపై యెట్టిపరిస్థితులలోనూ -ల్-**అల్** ను ఉపయోగించరాదు
  - **ఈ పురుష పద సర్వనామాలు పదాంతంలో మాత్రమే చేర్చబడతాయి .**
- ➢ ప్రతి పురుషం లోనూ ద్వివచన أَلضَّمَائِرُ ٱلْمُتَّصِلَةِ□□ - పురుష పద సర్వనామాలు –రెండు లింగాలవీ - ఒకే రూపంలో – ఉంటాయి -

తెలుగులో	అ'రబీ వాక్యం	తెలుగులో	అ'రబీ వాక్యం

ప్రథమ పురుషం - Third person			
أَكَلَهُ ذِئْبٌ	مَسَّهَا ضُرٌّ	**అకల హు** తినేసింది ♂ఆయనను **ది'బ్బు** తోడేలు	**మస్స హా** తాకింది ఆమెను ♀ **దు'ర్రు** ఆపద - (స్త్రీలింగం)
نَصَرَهُمَا	نَصَرَهُمَا	**నస'ర** సహాయం చేశాడు **హుమా** వారిద్దరికీ ♂	**నస'ర** సహాయం చేశాడు **హుమా** వారిద్దరికీ ♀ (స్త్రీలింగం)
ضَرَبَهُمْ شُرْطِيٌّ	أَخَذَهُنَّ الشَّيطَانُ	**ద'రబ** కొట్టాడు **హుమ్** వాళ్ళను ♂ **షుర్తియ్యు** పోలీసు	**అఖజ'** పట్టుకొన్నాడు **హున్న** (స్త్రీలింగం) వారిని -♀ **అష్టైతా'ను** ఇబ్బీసు
మధ్యమ పురుషం - second person			
رَأَيْتُكَ	رَأَيْتُكِ	**రాయతు** చూశాను **క** - నిన్ను♂	**రాయతు** చూశాను **కి** నిన్ను ♀(స్త్రీలింగం)
نَصَرَكُمَا	نَصَرَكُمَا	**నస'ర** ఆయన సహాయం చేశాడు **కుమా** మీఇద్దరికీ♂	**నస'ర** ఆయన సహాయం చేశాడు **కుమా** మీఇద్దరికీ♀(స్త్రీలింగం)
نَصَرَكُمْ	رَزَقَكُنَّ	**నస'ర** ఆయన సహాయం చేశాడు **కుమ్** ♂మీకు	**రజ'క'** ఆయన కావలిసినవన్నీ ప్రసాదించాడు **కున్న** మీఅందరికీ ♀(స్త్రీలింగం)
అరబీ వాక్యం	**అరబీ వాక్యం**	**తెలుగులో**	**తెలుగులో**
ఉత్తమ పురుషం - First person			
خَلَقَنِي	خَلَقَنِي	**ఖ'లక'** ఆయన పుట్టించాడు **నీయ్** ♂నన్ను	**ఖ'లక'** ఆయన పుట్టించాడు **నీయ్** ♀ నన్ను(స్త్రీలింగం)
خَلَقَنَا	خَلَقَنَا	**ఖ'లక'** ఆయన పుట్టించాడు **నా** ♂ మా ఇద్దరినీ / అందరినీ	**ఖ'లక'** ఆయన పుట్టించాడు **నా** ♀ మా ఇద్దరినీ / అందరినీ (స్త్రీలింగం)

❖ ఒకే క్రియకు , ఏకకాలంలో రెండు أَلضَّمَائِرُ أَلْمُتَّصِلَةِ **(వైకల్పిక) సర్వనామాలను కూడా - అంత్య ప్రత్యయం – Suffix – చేయవచ్చు ---**

- **అలాంటి పరిస్థితిలో — మొదటి అద్ద'మీరు కర్తకు ప్రతీక . తరువాతి స్థానంలో ఉన్న రెండో అద్ద'మీరు కర్మగా పనిచేస్తుంది .**

ఖలక్ - verb-పుట్టించాము **నా** doer- మేము ; ఖ'లక్'నా-హుమ్ **خَلَقْنَاهُمْ**

హుమ్ object వాళ్ళందరినీ

***al-Hajj*74 وَمَا قَدَرُواْ اللَّهَ حَقَّ قَدرِهِ **٩١** **al-Anaam* وَمَا قَدَرُواْ اللَّهَ حَقَّ قَدْرِهِ إِنَّ اللَّهَ لَقَوِيٌّ عَزِيزٌ

هَدَيْنَا كُمْ హదైనా-కుమ్ హదై - verb-సన్మార్గంచూపించాం- నా doer- మేము ;

కుమ్ object -మీఅందరికీ

❖

❖ ఈ అద్-ద'మాయిరు الضَّمَائِرُ الْمُتَّصِلَةِ లింగములు - వచనాలు [సంఖ్యలు] మరియూ - పురుషములకు తగట్టు -14 – రూపాలలో – ఉంటాయి –

➢ (Suffix) – కలిపి – రాయబడే - الضَّمَائِرُ الْمُتَّصِلَةِ అద్ద'మాయిరుల్ – ముత్తసి'ల –లను విశదీకరించే చార్ట్ -

الضَّمَائِرُ الْمُتَّصِلَةِ ఏకవచనం : Singular

ఉత్తమపురుషం ♂ పుం.లింగం	ఉత్తమపురుషం (స్త్రీ)♀	మధ్యమపురుషం ♂ పుం.లింగం	మధ్యమపురుషం (స్త్రీ)♀	ప్రథమపురుషం ♂ పుం.లింగం	ప్రథమపురుషం (స్త్రీ)♀
إِيَّاىَ	إِيَّاىَ	إِيَّاكَ	إِيَّاكِ	إِيَّاهُ	إِيَّاهَا
ఇయ్యాయ ♂ **నన్ను మాత్రమే** పుం.లింగం	**ఇయ్యాయ** ♀ నన్నుమాత్రమే (స్త్రీ)	**ఇయ్యాక** ♂ నిన్ను మాత్రమే **పుం.లింగం**	**ఇయ్యాకి** ♀ నిన్నుమాత్రమే (స్త్రీ)	**ఇయ్యాహు** ♂ అతనిని మాత్రమే **పుం.లింగం**	**ఇయ్యాహా** ♀ ఆమెను మాత్రమే- (స్త్రీ)

الضَّمَائِرُ الْمُتَّصِلَةِ - * ద్వివచనం Dual :

(* ప్రతి పురుషం లోనూ రెండు లింగాలకూ ఒకే ద్వివచన రూపం)

إِيَّانَا	إِيَّانَا	إِيَّاكُمَا	إِيَّاكُمَا	إِيَّاهُمَا	إِيَّاهُمَا

ఇయ్యా నా	ఇయ్యా నా	ఇయ్యా కుమా	ఇయ్యా కుమా	ఇయ్యా హుమా	ఇయ్యా హుమా
మాఇద్దరినీ మాత్రమే	మాఇద్దరినీ మాత్రమే	మీఇద్దరినీ మాత్రమే	మీఇద్దరినీ మాత్రమే	వారిద్దరినీ మాత్రమే	వారిద్దరినీ మాత్రమే
ఉత్తమపురు షం♂ పుం.లింగం ↕	ఉత్తమపు రుషం (స్త్రీ)♀ ↕	మధ్యమపురు షం ↕♂ పుం.లింగం	మధ్యమపురు షం ↕ (స్త్రీ)♀	ప్రథమపురు షం ♂ పుం.లింగం ↕	ప్రథమపురు షం ↕ (స్త్రీ)♀

ضَمَائِرُ الْمُتَّصِلَةِ బహువచనం P-l-u-r-a-l- :

إِيَّانَا	إِيَّانَا	إِيَّاكُمْ	إِيَّاكُنَّ	إِيَّاهُمْ	إِيَّاهُنَّ
ఇయ్యా నా	ఇయ్యా నా	ఇయ్యాకుమ్	ఇయ్యాకున్న	ఇయ్యా హుమ్	ఇయ్యాహు న్న
మాఅందరినీ మాత్రమే♂ పుం.లింగం	మాఅందరి♀ నీ మాత్రమే(స్త్రీ)	మీఅందరినీ మాత్రమే♂ పుం.లింగం	మీఅందరినీ మాత్రమే(స్త్రీ)♀	వారందరినీ మాత్రమే♂ పుం.లింగం	(స్త్రీ)♀ వారందరినీ మాత్రమే

End of the Lesson

పాఠం-42 أَلْأَسْمَاءُ الْإِشَارَةُ (నిర్దేశాత్మక సర్వనామాలు) – أَلْأَسْمَاءُ الْإِشَارَةُ

-అల్అస్-మాఉల్-ఇషారత్తు- the Pointing Nouns

Lesson : 42 : the Demonstrative pronouns

-][అ' ర బీ లో][أَلْأَسْمَاءُالْإِشَارَةُ **అల్అస్-మాఉల్-ఇషారత్తు (నిర్దేశాత్మక సర్వనామాలు):** నామవాచకాలు , ఉండే – దగ్గరి / దూరపు / మరియు ఇతర స్థలాలను – (Location of Nouns) - గుర్తించి మనకు తెలుపుతాయి .
- أَلْأَسْمَاءُالْإِشَارَةُ **అల్ అస్-మాఉల్-ఇషారః** ఏక మరియూ బహువచన - సర్వనామాలు - inflexible –నిర్దిష్టమైనవి - కాబట్టి - మూడు - cases - కేసులలోనూ - మార్పులేకుండా ఒకేలాగా రాయబడతాయి .

وَمَا قَدَرُواْ اللَّهَ حَقَّ قَدْرِهِ إِنَّ اللَّهَ لَقَوِيٌّ عَزِيزٌ ٩١ **al-Anaam*** وَمَا قَدَرُواْ اللَّهَ حَقَّ قَدْرِهِ **74** ***al-Hajj***

➢ أَلْأَسْمَاءُالْإِشَارَةُ_ **అల్ అస్-మాఉల్-ఇషారః** -- వాటి ఉచ్చారణగుర్తులు , రాతలో , మారకపోయినా - వాక్యంలో వాటి స్థితిని బట్టి , అవి - **రఫఃʼ - /- నసʼబ్- / -జర్-** అనే ఈ మూడు cases లో ఎదో ఒక స్థితిలో ఉన్నట్లుగా మనం గుర్తించాలి.

➢ أَلْأَسْمَاءُالْإِشَارَةُ_ **అల్ అస్మాఉల్-ఇషారహ్** లను – సర్వనామాలపైనే వాడాలి .

1-హాదʼల్-కితాబు=ఈ పుస్తకం	**+ కితాబుఁ(పుస్తకం)**	**హాదాʼ(ఇది/ ఈ)- పురుషలిలింగంపు-లింగం**
هَذَا ٱلكِتَابُ	**كِتَابٌ**	**+ هَذَا**
3- హాదʼ –కితాబుఁ=ఇది పుస్తకం هَذَا كِتَابٌ	كِتَابٌ	**+** هَذَا
1-తిల్కరుసులు=ఆ ప్రవక్తలు	**+ రుసులుఁ (ప్రవక్తలు)**	**+ తిల్క (అది / ఆ)- స్త్రీలింగం**
تِلْكَ ٱلرُّسُلُ	**+ رُسُلٌ**	**+ تِلْكَ**
2-**తిల్క రుసులుఁ=వాళ్ళు ప్రవక్తలు** تِلْكَ رُسُلٌ	رُسُلٌ	**+** تِلْكَ

➢ **నామవాచకాలున్న స్థలాలను - ధ్రువీకరించే ఈ** أَلْأَسْمَاءُالْإِشَارَةُ

అల్అస్-మాఉల్-ఇషారతు (నిర్దేశాత్మక సర్వనామాలు) మూడు రకాలుగా ఉన్నాయి -

- **అల్-కʼరీబు**-- నామవాచకాలున్న **దగ్గరి** స్థలాలను గుర్తించేవి--**أَلْقَرِيبُ**
- **అల్-బఈʼదు** -- నామవాచకాలున్న **దూరపు -** స్థలాలను సూచించేవి--**أَلْبَعِيدُ**
- **జʼర్-ఫుʼమకానిఁ** -- నామవాచకాలున్న **ప్రత్యేక** స్థలాలను తెలిపేవి--**ظَرْفُ مَكَانٍ**

➢ **ఐతే దీని ద్వివచన రూపాలు అరుదుగా కనపడతాయి .**

● تانِكَ/تينِكَ / تانِكَ	● ذَانِكَ/ذَ ينِكَ / ذَ انِكَ

➢ أَلْأَسْمَاءُالْإِشَارَةُ **అల్ అస్-మాఉల్-ఇషారః (నిర్దేశాత్మక సర్వనామాలు) - ఉదాహరణలతో**

ఏకవచనం – Singular

أَلْبَعِيدُ దూరపుసూచన-అల్-బఈʼదు-	**أَلْقَرِيبُ** దగ్గరి సూచన--అల్-కʼరీబు-

పుంలింగం ♂ ఏకవచనం	స్త్రీలింగం♀ ఏకవచనం	పుంలింగం♂ ఏకవచనం	స్త్రీలింగం♀ ఏకవచనం
ذَٰلِكَ-	تِلْكَ- *	هَذَا-	هَٰذِهِ*
జాలిక ♂	తిల్క*♀	హాజా♂	హాజిహి*♀
(ఆ / అది/ఆయన / వాడు)	(ఆ / అది/ అవి /ఆమె)	(ఈ / ఇది/ఈయన /వీడు)	(ఈ / ఇది/ఇవి/ఈమె)

Page | 314

పుంలింగం ♂ ఏకవచనం ఉదాహరణలు	స్త్రీలింగం♀ ఏకవచనం ఉదాహరణలు	పుంలింగం ♂ ఏకవచనం ఉదాహరణలు	స్త్రీలింగం♀ ఏకవచనం ఉదాహరణలు
ذَلِكَ–رَجُلٌ	تِلْكَ اُخْتٌ	هَذَا وَلَدٌ	هَذِهِ أَرْضٌ
దా'లిక-అజులుఁ ⬆ (వాడుఆయన-మగవాడు)	తిల్క-ఉ'ఖ్-తుఁ ⬆ (ఆమె సోదరి) ♀	హాదా'-వలదుఁ ⬆ (వీడు- బాలుడు)	హాది'హి-అర్-'దుఁ ⬆ (ఇది నేల) ♀
↘ ذَلِكَ قَلَمٌ	↘ تِلْكَ طَبِيْبَةٌ	↘ هَذَا رَجُلٌ	↘ هَذِهِ اُمٌّ
దా'లిక-క'లముఁ ⬆ (అది- క'లము)	తిల్క-త'బీబతుఁ ⬆ (ఆమె- వైద్యురాలు)	హాదా'-ర్రజులుఁ ⬆ (ఈయన- మగవాడు)	హాది'హి-ఉమ్ముఁ ⬆ (ఈమె తల్లి) ♀
ذَلِكَ اُسْتَاذٌ	تِلْكَ شَجَرَةٌ	↘ هَذَا طِفْلٌ	↘ –هَذِهِ شَجَرَةٌ
⬆దా'లిక-ఉస్-తా దుఁ' (ఆయన-ఒజ్జ-Teacher)	తిల్క-షజరతుఁ ⬆ (అది చెట్టు) ♀	హాదా'-తి'ఫ్'-లుఁ ⬆ (వీడు- పసికందు)	హాది'హి-షజరతుఁ ⬆ (ఇది చెట్టు) ♀
----------	* تِلْكَ أَشْجَارٌ తిల్క- అష్- జారుఁ (అవి-చెట్లు-] [అస్థిర బహువచనం) ♀	--------	* هَذِهِ أَشْجَارٌ హాది'హి- అష్-జారుఁ (ఇవి-చెట్లు-] [అస్థిర బహువచనం)♀

*- 1- అస్థిర బహువచనాలకూ, - 2 – ఏకవచన స్త్రీలింగాలకూ , మరియూ -3- గైరు-ఆ'కి'లుఁ – (మనుషులకు తప్ప మిగిలిన అన్నింటికీ)- కూడా ఏకవచన స్త్రీలింగ - అల్ అస్-మాఉల్-ఇషారః

(నిర్దేశాత్మక సర్వనామాల) నే [బహువచనంగా] వాడాలి.***పూర్తివివరాలకు (బుక్-2) రెండోభాగం అత్తద్కి'రు వత్తానీసు' లిల్ ఫా'ఇలి వల్ మఫ్'ఊలి – అనే పాఠాన్ని సంప్రదించండి . .

అల్- అస్-మాఉల్-ఇషారః --أَلْأَسْمَاءُالْإِشَارَةُ--- ద్వివచనం- Dual -ముఅ'రబులు-(* వీటి గుర్తులు మారగలవు) ఉదాహరణాలతో

1-కర్తగా- మరియూ 2-కర్మగా+షష్ఠీ

أَلْأَسْمَاءُالْإِشَارَةُ---ద్విచనం- Dual - *ముఅ'రబులు

పుంలింగం ♂ ద్విచనం / ఉదాహరణలతో	స్త్రీలింగం♀ ద్విచనం / ఉదాహరణలతో	పుంలింగం ♂ ద్విచనం / ఉదాహరణలతో	స్త్రీలింగం♀ ద్విచనం / ఉదాహరణలతో
ذَانِكَ ♂ దా'నిక (కర్తగా)- ♂ ذَيْنِكَ దై'నిక (కర్మగా+షష్ఠీ) ఆరెండు/ఆఇద్దరు□మగ ♂	♀తానిక تَانِكَ (కర్తగా)- ♀تَيْنِكَ తైనిక (కర్మగా+షష్ఠీ) ఆ రెండు /ఆఇద్దరు (ఆడ♀	♂హాదా'ని هَذَانِ - (కర్తగా)- ♂هَذَيْنِ హాదై'ని (కర్మగా+షష్ఠీ) ఈరెండు/ఈ ఇద్దరు (మగ♂	♀హాతాని هَتَانِ (కర్తగా)- ♀هاتَيْنِ హాతైని (కర్మగా+షష్ఠీ) ఈరెండు/ఈఇద్దరు □ఆడ♀
ذَانِكَ صَدِيْقَانِ	تَانِكَ مِرْوَحَتَانِ	هَاذَانِ صَدِيْقَانِ	هَاتَانِ مِرْوَحَتَانِ
దా'నిక స'దీకా'ని ↑ (ఆ ఇద్దరు మిత్రులు) (కర్తగా)-	తానిక మిర్వహ'తాని ↑ (అవి రెండు ఫంఖాలు) (కర్తగా)-	హాదా'ని స'దీకా'ని ↑ (ఈ ఇద్దరు ద్దరు మిత్రులు) (కర్తగా)-	హాతాని మిర్వహ'తాని ↑ (ఇవి రెండు ఫంఖాలు) (కర్తగా)-
ذَيْنِكَ صَدِيْقَيْنِ	تَيْنِكَ – مِرْوَحَتَيْنِ	هَاذَيْنِ صَدِيْقَيْنِ	هَاتَيْنِ مِرْوَحَتَيْنِ
దై'నిక స'దీకై'ని ↑ (ఆ ఇద్దరు మిత్రులు) (కర్మగా+షష్ఠీ)	తైనిక మిర్వహ'తైని ↑ (అవి రెండు ఫంఖాలు) (కర్మగా+షష్ఠీ)	హాదై'ని స'దీకై'ని ↑ (ఈ ఇద్దరు మిత్రులు) (కర్మగా+షష్ఠీ)	హాతైని మిర్వహ'తైని ↑ (ఇవి రెండు ఫంఖాలు) (కర్మగా+షష్ఠీ)
ذَانِكَ طَالِبَانِ	تَانِكَ إِمْرَأَتَانِ	↓هَذَانِ طَالِبَانِ هَاذَانِ – طَالِبَانِ	هَاتَانِ إِمْرَأَتَانِ

దా'నిక తా'లిబాని ↑ (ఆఇద్దరువిద్యార్థులు)(కర్తగా)-	తానిక ఇమ్రుఅ'తాని ↑ (ఆఇద్దరు స్త్రీలు) (కర్తగా)	హాదా'ని తా'లిబాని ↑ (ఈ ఇద్దరు విద్యార్థులు) (కర్తగా)-	హాతానిఇమ్రుఅ'తాని ↑ (ఈ ఇద్దరు స్త్రీలు) (కర్తగా)-
ذَيْنِكَ طَالِبَيْنِ	تَيْنِكَ إمْرَأَتَيْنِ	هَاذَيْنِ طَالِبَيْنِ	هَاتَيْنِ إمْرَأَتَيْنِ
↑ దై'నికతా'లిబైని (ఆఇద్దరువిద్యార్థులు) (కర్మగా+షష్ఠీ)	↑ తైనిక ఇమ్రుఅ'తైని (ఆఇద్దరు స్త్రీలు)(కర్మగా+షష్ఠీ)	↑ హాదై'నితా'లిబైని (ఈ 2 విద్యార్థులు) (కర్మగా+షష్ఠీ)	↑ హాతైని ఇమ్రుఅ'తై ని (ఈ ఇద్దరు స్త్రీలు) (కర్మగా+షష్ఠీ)
ذَانِكَ خَصْمَانْ	تَانِكَ بِنتَانِ	هَاذَانِ خَصْمَانِ	هَاتَانِ بِنتَانِ
↑ దా'నిక ఖ'స్'మాని (ఆ ఇద్దరు శత్రువులు) (కర్తగా)-	↑ తానిక బిన్తాని (ఆ 2 అమ్మాయిలు) (కర్తగా)-	హాదా'ని ఖ'స్'మాని ↑ (ఈ 2 శత్రువులు) (కర్తగా)-	హాతాని బిన్తాని↑ (ఈ 2 అమ్మాయిలు)(కర్తగా)-
ذَيْنِكَ خَصْمَيْنِنِ	تَيْنِكَ بِنتَيْنِ	هَاذَيْنِ خَصْمَيْنِ	–هَاتَيْنِ بِنتَيْنِ
↑ దై'నిక ఖ'స్'మైని ↑ (ఆఇద్దరు శత్రువులు) (కర్మగా+షష్ఠీ)	↑ తైనిక బిన్తైని (ఆ 2 అమ్మాయిలు) (కర్మగా+షష్ఠీ))	↑ హాదై'ని ఖ'స్'మైని ↑ (ఈ 2 శత్రువులు) (కర్మగా+షష్ఠీ)	↑ హాతైని బిన్తైని (ఈ 2 అమ్మాయిలు) (కర్మగా+షష్ఠీ)

బహువచనం -Plural -

➢ అల్ అస్-మాఉల్-ఇషారః أَلْأَسْمَاءُالْإِشَارَةُ –బహువచనం - ఉదాహరణలతో

పుంలింగం ♂ బహు వచనం- ఉదాహరణలు	స్త్రీలింగం♀ బహు వచనం - ఉదాహరణలు	పుంలింగం ♂ బహు వచనం- ఉదాహరణలు	స్త్రీలింగం♀ బహు వచనం- ఉదాహరణలు
^^ఉలాఇక أُلآئِكَ (స్త్రీ+పు) వారందరూ (^^మనుషులకు	^^ఉలాఇక أُلآئِكَ (స్త్రీ+పు) వారందరూ	^^ హాఉలాఇ هَؤُلَاءِ (స్త్రీ+పు) వీరందరూ	^^ హాఉలాఇ هَؤُلَاءِ (స్త్రీ+పు) వీరందరూ (^^మనుషులకు

وَمَا قَدَرُواْ اللَّهَ حَقَّ قَدَرِهِ إِنَّ اللَّهَ لَقَوِيٌّ عَزِيزٌ ٩١ **al-Anaam* **

وَمَا قَدَرُواْ اللَّهَ حَقَّ قَدْرِهِ **74** ***al-Hajj***

మాత్రమే^^)	(^^మనుషులకు మాత్రమే^^)	(^^మనుషులకు మాత్రమే^^)	మాత్రమే^^)
هَوُلَاءِ مُسْلِمَاتٌ	هوُلَاءِ مُسْلِمُوْنَ	أُولئِكَ مُسْلِماتٌ	أُولئِكَ مُسْلِمُوْنَ
↕హావులాఇ ముస్-లిమాతుం (వీళ్ళు ముస్-లిము స్త్రీలు)	↕హావులాఇ ముస్-లిమూన (వీళ్ళు ముస్-లిము పురుషులు)	↕ఉలాఇక ఉలాఇక ముస్-లిమాతుం (వాళ్ళు ముస్-లిము స్త్రీలు)	↕ఉలాఇక ముస్-లిమూన (వాళ్ళు ముస్-లిము పురుషులు)
هَوُلَاءِ مُؤْمِنَاتٌ	هوُلَاءِ مُؤْمِنُوْنَ	أُولَئِكَ مُوْمِنَاتٌ	أُولَئِكَ مُوْمِنُونَ
↕హావులాఇ ↑ము'మినాతుం (వీళ్ళు మోమినుస్త్రీలు)	↕హావులాఇ ↑ము'మినూన (వీళ్ళు మోమిను పురుషులు)	↕ఉలాఇక ↑ము'మినాతుం (వాళ్ళు మోమిను స్త్రీలు)	ఉలాఇక ↑ ము'మినూన (వాళ్ళు మోమిను పురుషులు)
هَوُلَاءِ صَادِقَاتٌ	هَوُلَاءِ صَادِقُوْنَ	أُولئِكَ صَادِقَاتٌ	أُولئِكَ صَادِقُوْنَ
హావులాఇ↑ సా'దికా'తుం ↑(వీళ్ళు నిజంపలికే స్త్రీలు)	హావులాఇ ↑సా'దికూ'న↕ (వీళ్ళు నిజంపలికే మగవారు)	ఉలాఇక↕ సా'దికా'తుం ↑(వాళ్ళు నిజంపలికే స్త్రీలు)	ఉలాఇక ↑సా'దికూ'న ↑(వాళ్ళు నిజంపలికే మగవారు)

- ఉలా-ఇక- - మరియు - హావులాఇ - అనే – أَلْأَسْمَاءُالْإِشَارَةُ అల్ అస్మాఉల్ ఇషారహ్ బహువచనా రూపాలను - ప్రత్యేకించి - **మనుషులకు** - మాత్రమే ఉపయోగించాలి.
- 1-ఇతర జీవాలకు మరియు , 2- వస్తువులకు + 3- బ్రోకెస్ - ప్లూరల్స్ - లకు + 4- పురుషలింగ అస్తిర - బహువచనాలకు కూడా - హజిహి - / - తిల్క్ - అనే స్త్రీ- లింగ - ఏకవచన రూపాలనే వాడాలి .
- బహువచన ఉదాహరణలు : - తిల్క్ - హాది'హి

تِلْكَ اَلْدُرُوْسُ	دُرُوْسٌ	تِلْكَ
↕తిల్క్-దురూసు(ఆ పాఠాలు)	↕దురూసుం (పాఠాలు)	↕తిల్క్ (ఆ/అవి/అది)

Wa Mayya'ashu an d'hikrir-RAHMAANi nuqayyid lahu Shaitaanan - fahuwa lahu qareenun .

هَذِهِ	بُيُوتٌ	هَذِهِ ٱلْبُيُوتُ
↑హాది'హి (ఈ/ఇవి/ఇది)	↑బుయూతుఁ (ఇండ్లు)	↑హాది'హిల్-బుయూతు (ఈ ఇండ్లు)

End of the Topic

✓ మరికొన్ని أَلْأَسْمَاءُالْإِشَارَةُ అల్-అస్మాఉల్ – ఇషారహ్ లు – ముఖ్యంగా అల్- కు'ర్-ఆ'స్- లో కనబడతాయి – అవి ---

• كَذَٰلِكَ	కజాలిక అలా/ ఆ విధంగా
هَكَذَا	హాకజా ఇలా/ ఈ విధంగా
• هُنَا	హునా ఇక్కడ
هَاهُنَا	హాహునా ఇక్కడే
• ثَمَّ	త్సమ్మ అక్కడే

End of the Lesson

యదీఉ' మిన్ దూని-ల్లాహి మా లా యదు'ర్రుహూ వమాలా యన్ఫ'ఉహూ (.) దా'లిక హువల్ ద'లాలుల్ బఈ'దు (12) యదీఉ' లమన్ ద'ర్రూహూ అక్'రబు మిన్ నఫ'ఇహి (.) లబి'సల్ మౌలా వ లబి'సల్ అసీరు (13) – (సూ రతుల్ హజ్జి)

***వ జాహి'దూ ఫి'ల్లాహి హ'క్క' జిహా'దిహి (.) హువ -జీ-తబాకుమ్ వమా జఅ'ల అ'లైకుమ్ ఫి'ద్దీని మిఁ హ'రజిన్ (.) మిల్లత అబీకుమ్ ఇబరాహీమ (.) హువ సమ్మాకుముల్ ముస్లిమీన మిన్ క'బ్-లు వఫీ' హాదా' లియకూనర్-రసూలు షహీదఁ అ'లైకుమ్ వతకూనూ షుహదాయ అ'లన్-న్నాసి (.) ఫ'అకీ'ముస్-స్స'లాత, వ ఆతుజ్-జ'కాత వ్'ఆతసి'మూ బిల్లాహి హువ మౌలాకుమ్ , ఫ'నిఅ'మల్ మౌలా వ ఫ'నిఅ'మన్-న్నసీరు *** (78) – (సూరతుల్ హజ్జి)

అల్-అస్-మాఉల్ మౌసూ'లుఃలో-పాఠం-43.

-సంబంధ సర్వనామాలు- أَلْأَسْمَاءُالْمَوْصُوْلَةُ

Lesson : 43-**The Conjunctive Noun–**

أَلْأَسْمَاءُالْمَوْصُوْلَةُ

- أَلْأَسْمَاءُالْمَوْصُوْلَةُ - అల్-అస్-మాడుల్ మౌసూ'లు: తమకంటే ముందున్న ఒక నిర్దిష్ట - పదాన్ని-[1]- వర్ణిస్తూ / వివరిస్తూ , మరియూ దానిని –[2] – తర్వాత వచ్చే వాక్యంతో కలుపుతాయి .
  - పై వర్ణనను / వివరణను --- సిల(తు) అంటారు.
  - ఇలాంటి వాక్యాలలో – ఆఇదుఁ - అనే మరో అదనపు –**noun** - కూడా ఉండాలి .
  - రెలటివ్ **pronouns** - ను తిరిగి - - అర్థపరంగా **nouns** తో కలపటానికి ఆఇదుఁ చాలా అవసరం.

- أَلْأَسْمَاءُالْمَوْصُوْلَةُ **-** అల్-అస్-మాడుల్ మౌసూ'లు- **సంబంధ సర్వనామాలు వాక్యంలో ఎక్కడైనా ఉండవచ్చు..**

- أَلْأَسْمَاءُالْمَوْصُوْلَةُ **-** అల్-అస్-మాడుల్ మౌసూ'లు- సంబంధ- సర్వనామాల తర్వాతనే వాక్యంలో صلة సిల(తు) రావాలి .
- أَلْأَسْمَاءُالْمَوْصُوْلَةُ - **అల్-అస్-మాడుల్ మౌసూ'లు** -- సంబంధ- సర్వనామాలు (مَبْنِي) – మబ్ని య్యుఁ. ఐనందున - స్థితులు మారినా వీటి ఏక / బహువచన రూపాల - ఉచ్చారణా గుర్తులు మారకుండా నిలకడగా ఉంటాయి.
- ఐతే أَلْأَسْمَاءُالْمَوْصُوْلَةُ - **అల్-అస్-మాడుల్ మౌసూ'లు** -- వీటి ద్వివచన రూపాలు **ముఅరబులు** కాబట్టి – వీటి వొవెల్ – సైన్స్ , విభక్తిపరంగా మారవచ్చు -- అందు వలన వీటికి రెండు రూపాలుంటాయి .

వచనం	పురుషలింగంపుంలింగం↓		స్త్రీలింగం↓	
	♂		♀	
ఏకవచనం	♂ అల్లదీ'– = ఎవరైతే– ఒక పురుషుడు /వస్తువు♀↓	أَلَّذِى	♀ అల్లతీ– = ఎవరైతే–ఒక స్త్రీ /వస్తువు♀↓	أَلَّتِى
ద్వివచనం	ద్వివచనం ♂1– అల్లదా'ని– (కర్తగా) ఎవరైతే ఇద్దరు పురుషులు / ఏవైతే (2 – వస్తువులు)	أَلَّذَانِ	ద్వివచనం ♀1–అల్లతాని (కర్తగా)– ఎవరైతే ఇద్దరు (స్త్రీలు) / ఏవైతే (2 –వస్తువులు)	اَلَّتَانِ
	ద్వివచనం 2–అల్లదై'ని	أَلَّذَيْنِ	ద్వివచనం 2–అల్లతైని– – (కర్మగా+షష్ఠీ)↓	اَلَّتَيْنِ



Example	أَلْأُمُّ الَّتِي تُرَبِّى أَوْلَادهَا – IT IS THE MOTHER WHO , CIVILIZES HER OFF-SPRING ఏకవచనం	أَللَّهُ الَّذي خَلَقَكُمْ – IT IS ALLAAHU , WHO HAS CREATED YOU ఏకవచనం

Example	هَاتَانِ أَلْمُسْلِمَتَانِ الَّتَانِ ..... THESE ARE THE TWO MUSLIMAHS ,WHO ...(NOMINATIVE CASE) ద్వివచనం	هَاتينِ أَلْمُسْلِمَتَيْنِ الَّتَيْنِ ...THESE ARE THE TWO MUSLIMAHS ,WHO (ACCUSATIVE CASE ద్వివచనం)	وَالَّذَانِ يَأتِيَانِهَا – Those 2 persons , who indulged in ...(zina) ద్వివచనం	رَبَّنَا أرِنَا الَّذَيْنِ – o Rab ! show us Those 2 Men who, , (misled us) ద్వివచనం
Example	وَ اَلّاي يَئِسْنَ مِنَ الْمَحِيضِ ...Those **women** who have attained menopause... /// وأُمَّهاتُكُمْ الّتِي أرْضَانَكُمْ ... and those of your mothers who suckled you ... బహువచనం		ألَّذِيْنَ يَذْكُرُونَ أللَّهَ ...Those **men** who remember ALLAAHA బహువచనం	

❖ **వివరణ :** أَلْأَسْمَاءُالْمَوْصُوْلَةُ **అల్లజీన / అల్లాయీ / అల్లతీ / అల్లవాతీ** వీటిని - మనుషులకు (**ఆ'కి'లుఁ** - అంటే - తెలివిగలవారని అరబ్బుల అంచనా) మాత్రమే వాడాలి , కానీ – ఇతర నామవాచకాలకు ఉపయోగించకూడదు.

❖ మనుషులను తప్పించి , మిగిలిన అన్ని **గై'రు-ఆకి లుఁ** (తెలివి లేనివని అర్థం) బహువచన నామవాచకాలకు మాత్రం - - - స్త్రీలింగ ఏకవచన - సంబంధ సర్వనామం - **అల్లతీ** - నే వాడాలి.

وَمَا قَدَرُواْ اللَّهَ حَقَّ قَدَرِهِ إِنَّ اللَّهَ لَقَوِيٌّ عَزِيْزٌ ٩١ *al-Anaam**

وَمَا قَدَرُواْ اللَّهَ حَقَّ قَدَرِهِ **74** *al-Hajj***

❖ జమఉ - ముకస్సిరి - అస్థిర బహు వచనాలకూ - పై నిబంధన వర్తిస్తుంది – కావున - అవి పురుషలింగాలైనా – సరే వాటికి కూడా - స్త్రీలింగ ఏకవచన – రూపం - **అల్లతీ** - నే ఉపయోగించాలి.

❖

❖ ఉదాహరణకు: أَلْأَسْمَاءُالْمَوْصُوْلَةُ

❖ జమఉ - ముకస్సిరి --అల్ కుతుబు-ల్లతీ	❖ أَلْكُتُبُ أَلَّتِي
❖ జమఉ - ముకస్సిరి -- అర్ ర్రుసులు-ల్లతీ	❖ أَلْرُّسُلُ أَلَّتِي

❖ సంబంధ సర్వనామాలుగా —పనిచేసే కొన్ని ప్రరశ్నార్థకాలు :

مَا	మా	యేదైతే
مَنْ	మన్	యెవరైతే

End of the Lesson

*****నిఅ'మల్ మౌలా , నిఅ'మస్-న్నసీ'రు *** ఫా'క' కుల్లి దీ'ఇ'ల్మిస్ అ'లీముస్ *** తబారక-స్ము రబ్బిక దు'ల్ జలాలి వల్-ఇక్రామి ***సుబుహా'న రబ్బియల్ ఆ'ల్ అ'లీయ్యిల్ వహ్హా'బ్ ***అర్-హ'మర్-ర్రాహి'మీస్ ***– అల్-హ'న్నాస్***-అల్-మన్నాస్ *** యా హ'య్యు యా క'య్యూము బిరహ్మా'తిక అస్తగీసు'**

***** అఫ' మస్ షరహ'ల్లాహు సద్'రహు లిల్ ఇస్లామి ఫ'హువ ఆ'లా నూరిమ్-మిర్-ర్రబ్బిహి-ఫ' వైలుల్ లిల్-కా'సి'యతి కు'లూబిహిమ్ మిస్ ది'క్రిల్లాహి * ఉలాయిక ఫీ' ద'లాలిమ్ ముబీని (సూరతుజ్-జు'మరి -౨౨) *****

పాఠం- 44 -- ప్రశ్నార్థకములు -(?)-

(م) الحروف الاستفهام

INTERROGATIVE PRONOUNS .

అల్ హు'రూఫు'ల్-ఇస్-తిఫ్'హా'మి- . అలీఫు

Lesson : 44 : Words of Questioning

مَا	**మా** ఏది? /ఏమి?	مَا اسْمُهُ ؟ [మాఇస్ముహు] మస్-ముహు?	ఆయన పేరేమిటి ?
مَتَى	**మతా / అయ్యాన** ఎప్పుడు	مَتَى الْإِمْتَحَانُ ؟	మత ల్ఇమ్తిహా'ను .? పరీక్ష ఎప్పుడు .?]
أَنَّا	**అన్నా** ఎక్కడి నుంచి	أَنَّا لَكِ هَذَا ؟	అన్నా లకి హాదా ?] నీకు ఎక్కడి

Wa Mayya'ashu an d'hikrir-RAHMAANi nuqayyid lahu Shaitaanan - fahuwa lahu qareenun .

	ఎవరినుండి ?	నుంచి వచ్చింది
مَاذَا	**మాదా' ఏమి/ఏది ?**	مَاذَا - تَعْمُرِينَ ؟ మాదా' తఅ'మురీన ? మీరేమంటారు ?
مَنْ	**మన్ ఎవరు ?**	مَنْ هِيَ ؟ మఁ హియ ? ఆమె ఎవరు .?
لِمَاذَا	**లిమాదా' ఎందుకు ?**	لِمَاذَا فَرَرْتَ ؟ లిమాదా'ఫరర్త .? ఎందుకు పారిపోయావ్ ?
كَيْفَ	**కైఫ ఎలా / ఎట్లాగా ?**	كَيْفَ هَالُكَ ؟ కైఫ హాలక్ . ? ఎలాగున్నావ్ .?]
أَيْنَ	**ఐన ఎక్కడికి?**	أَيْنَ - الْكِتَابُ ؟ ఐ'నల్-కితాబు? పుస్తకం ఎక్కడ ?
كَمْ	**కమ్ ఎంత / ఎన్ని ?**	كَمْ- سَعَارُ-تُفَّاحَةٍ ؟ కమ్ సఅ'రు తుఫ్ఫాహతిఁ ? ఆపిల్-పండు ధర ఎంత. ?
هل-أ	**అ ? / హల్ ?** = ఔనా // అలాకాదా (?– విచారణా / ప్రశ్నార్థకాలలోని మొదటిఅక్షరం)	أ أَنْتَ فَلَّاحٌ ؟ అ అఁత ఫల్లాహుఁ ? నువ్వు రైతువా ? هَلْ عِنْدَكَ فُلُوْسٌ ؟ - హల్ ఇన్-దక ఫులూసుఁ ? నీ దగ్గర డబ్బుందా ?

END OF THE LESSON



45. అల్ హు'రూఫు'ల్-జర్ర్- .విభక్తి ప్రత్యయ అవ్యయములు // الْحُرُوْفُ الْجرّ

Kesrah Prepositions //

Lesson : 45 Kesrah Prepositions

- **అల్ హు'రూఫు'ల్-జర్ర్ :** **అరబ్బీభాషలో** - పదిహేడు విభక్తిప్రత్యయ అవ్యయములు - أَلْحُرُوفِ الْجَرّ

-అల్ హు'రూఫు'ల్- జర్ర్ (Kesrah Prepositions) ఉన్నాయి

- **أَلْحُرُوفِ الْجَرّ- అల్ హు'రూఫు'ల్- జర్ర్** - ప్రత్యేకమైన ఈ వ్యాకరణాంశాలు నామవాచకాల ముందు మాత్రమే వస్తాయి

وَمَا قَدَرُواْ اللَّهَ حَقَّ قَدْرِهِ إِنَّ اللَّهَ لَقَوِيٌّ عَزِيزٌ ٧٤ *al-Hajj*** وَمَا قَدَرُواْ اللَّهَ حَقَّ قَدْرِهِ إِنَّ اللَّهَ لَقَوِيٌّ عَزِيزٌ ٩١ *al-Anaam**

- తత్ఫలితంగా أَلْحُرُوفِ الْجَرِّ **అల్ హు'రూఫు'ల్- జర్రీ** తమ ఉనికి రీత్యా తర్వాత ఉన్న నామవాచకపు ఉచ్చారణ గుర్తును ప్రభావితంచేసి దానిని **కెస్రహ్**ు గా మార్చి వేస్తాయి.
- కొన్ని –أَلْحُرُوفِ الْجَرِّ **అల్ హు'రూఫు'ల్- జర్రీ (Kesrah Prepositions)** -నామవాచకాలతో కలిపి రాయబడతాయి –మరి కొన్ని విడిగానే వుంటాయి -

✓ గమనిక :ఈ -أَلْحُرُوفِ الْجَرِّ - **అల్ హు'రూఫు'ల్- జర్రీ (Kesrah Prepositions)** - క్రియలపై దాపురించవు --మరియూ క్రియలను ఏమాత్రమూ - ఏవిధంగానూ ---ప్రభావితంచేసి మార్చలేవు .

➢ **అల్ హు'రూఫు'ల్- జర్రీ** – أَلْحُرُوفِ الْجَرِّ –విభక్తి ప్రత్యయ అవ్యములు / అవి ఇవే

	అల్ హు'రూఫు'ల్- జర్రీ حُرُوْفُ الْجَرِّ	**దాని అర్థం / అర్థాలు**	**ఉదాహరణలు అ'రబీలో**
1	بِ బావు	**తోడు / తో / లో** **(రాశాడు – టీచర్- కలం తో)**	كَتَبَ الْمُدَرِّسُ بِقَلَمٍ (కతబ-ల్-ముదర్రిసు బి క'లమిఁ)
2	تَ తావు*	**...పైన / సాక్షిగా *(అల్లాహ్ పై ఒట్టు ప్రమాణం)**	تَاللّٰه (తల్లాహి)
3	وَ వావు*	**...పైన / సాక్షిగా *(మరియు అత్తి –fig – పై ఒట్టు , మరియూ ఒలివ్ - olive – పై ప్రమాణం**	وَالتِّيْنِ وَالزَّيْتُوْنِ (వత్తీని వజ్జై'తూని)
4	كَ కాపు	**మాదిరి / లాగా** **(ఆయన - బలవంతుడు- సింహం - లాగా)**	هُوَ ضَوِيٌّ كَاَسَدٍ (హువ క'వియ్యుఁ కఅసదిఁ)
5	إِلَي ఇ'లా	**వరకు / వైపుకు / కి / కు** **(వెళ్ళాడు- హామిద్ – మస్జిదు –కు)**	ذَهَبَ حَامِدٌ اِلَى مَسْجِدٍ (ద'హబ హా'మిదుఁ ఇ'ల- ల్- మస్జిది)
6	عَنْ అ'న్	**గురించి / నుండి / నుంచి-** **(అడుగుతున్నారు - ప్రజలు- కి'యామతు ను –గురించి)**	يَسْاَلُ النَّاسُ عَنْ الضَّاعَةِ (యెస్అలు- న్నాసు అని- ల్- కి'యామతి)

7	فِيْ ఫీ	**లో - లోపల** **(విమానాలు –ఉన్నాయి- airport -లో)**	طيّارَاتٌ فِى الْمَطَارِ త'య్యారాతుఁ ఫీ-'ల్-మతా'రి
8	مِنْ మిఁ	**లోని - నుండి** **(నికాహ్' – ప్రవక్త-ﷺ గారి- పద్ధతుల లోనిది)**	النِّكَاحُ مِنْ السُّنّةِ (అన్నికాహు' మిన-స్-సున్నతి)
9	مُذْ - مُنْذُ ముందు'/ముద్'	**ముందు నుండి** **-1-(గంట ముందు నుండి) /** **-2- (చాలా కాలం ముందు నుండి)**	مَنْذُ سَاعَةٍ / مُذْ مُدَّةٍ (1-ముందు' సాఅ'తిఁ) / (2-ముద్' ఫ'తరతిఁ)
10	عِنْدَ ఇఁ-'ద	**తో/వద్ద** **(అతని వద్ద car ఉంది)**	عِنْده سَيَّارَةٌ (ఇఁ-దహు సయ్యారతుఁ)
11	ل లాముఁ	**... ది / ...కి /... కై / ...కో / ...కొఱకు** **(నీకో సైకిలు ఉంది)**	لَكَ دَرَّاجَةٌ (లక దర్రాజతుఁ)
12	عَلَي ఆ'ల	**పై -పైన – పైకి** **(చెట్టు పై పక్షి ఉంది)**	عَلَى الشَّجَرَةِ طَائِرٌ (**ఆ'ల** ష్-షజరతి తా'ఇరుఁ)
13	خَلَا ఖ'లా	**తప్ప / కాకుండా** **(చదివాను-అన్ని పుస్తకాలనూ-తప్ప- ఒకదానిని -)**	قَرَأْتُ كُتُبًا خَلَا وَاحِدًا (క'రఅ'తు కుతుబఁ ఖ'లా వాహి'దా)
14	رُبَّ రుబ్బ	**కావచ్చు/ ఉండవచ్చు** **(కావచ్చు –యెవరైతే-అల్లాహును నిరాకరిస్తారో వారు-[ఇలా కోరుకోవచ్చు]-బాగుండేది-తాము అయ్యుంటే- ముస్లిములు)**	رُبَّمَا يَوَدُّ الَّذِينَ كَفَرُوا لَوْ كَانُوا مُسْلِمُونَ (రుబ్బమా యవద్దుల్లజీన కఫరూ – లౌ కానూ ముస్లిమూన)
15	حَاشَا హా'ష	**తప్ప / కాకుండా** **(చూశాను- మసీదులన్నీ --తప్ప = ఒక్కటిని –)**	زُرْتُ الْمَسَاجِدَ حَاشَا مَسْجِدًا (జుర్తుల్ మసాజిద హాష మస్జిదా)
16	عَدَا అ'దా	**తప్ప / కాకుండా** **(చూశాను- మసీదులన్నీ --తప్ప = రెండింటిని –)**	زُرْتُ الْمَسَاجِدَ عدا مَسْجِدَيْنِ (జుర్తుల్ మసాజిద అ'దా మస్జిదైని)

17	حَتَّي హ'త్తా	--- వఱకు (నిద్రపోయాడు- ఖా'లిద్- -తెల్లారే దాకా)	نام خَالِدٌ حتّى الفَجْر (నామ ఖా'లిదుహ'త్తల్-ఫ'జ్-ఠ)

- حُرُوْفُ الْجرِّ - **అల్-హు'రూఫు' జర్రి** (Prepositions) లలో కొన్నింటికి - మొత్తం అన్నీ - 14 - **ఆద్ద్ ద'మాఇరుల్ ముత్తసి'ల** ◌ లను కలప వచ్చు . అప్పుడు ఈ -14 – **ఆద్ద్ ద'మాఇరుల్ ముత్తసి'ల** ◌ - పరోక్ష-కర్మలు [- Indirect objects -] గా పనిచేస్తాయి :
- حُرُوْفُ الْجرِّ -- أَنَا నేను ☐ أَنْتَ నువ్వు ☐ هُوَ అతడు - లతో కొన్ని ఉదాహరణలు :

